

అలరించిన మహిళా దినోత్సవం, ఉగాది కవి సమ్మేళనం

మహబూబ్‌నగర్ : జిల్లాకు చెందిన తెలంగాణ మహిళా సాహిత్య సాంస్కృతిక సంస్థ, అక్షర కౌముది సాహితీ సామాజిక సంస్థ, వినాయక డెవలపర్స్ సంయుక్త ఆధ్వర్యంలో సికింద్రబాద్ లోని శివానందశ్రమంలో ఆదివారం నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు, ఉగాది కవి సమ్మేళనం అలరించింది. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా పరిషత్ చైర్ పర్సన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ సాహిత్య సంస్థల ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం, కవి సమ్మేళనం నిర్వహించడం అభినందనీయమన్నారు.అనంతరం ఏడుగురు మహిళా మూర్తులను సత్కరించారు. కార్యక్రమంలో జాతీయ సాహిత్య పరిషత్ అధ్యక్షులు ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి ,పద్యకవి డాక్టర్ నలవోలు నర్సింహరెడ్డి, తెలంగాణ మహిళా సాహిత్య సాంస్కృతిక సంస్థ అధ్యక్ష కార్యదర్శులు రావూరి వనజ, జి.శాంతారెడ్డి. అక్షర కౌముది సంస్థ అధ్యక్ష, కార్యదర్శులు తులసి వెంకట రమణాచార్యులు, మూర్తి శ్రీదేవి. గంట మనోహన్‌రెడ్డి, అరుణ, గణేష్, పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా ఉంటా: ఎమ్మెల్యే

నవతెలంగాణ -మహమ్మదాబాద్

మండల పరిధిలోని షేక్ పల్లి తండాకు చెందిన బద్రి నాయక్ అనే కార్యకర్త ఇటీవల అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకొని పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి ఆదివారం కుటుంబీకులను పరమార్శించి రూ. 5వేల ఆర్థిక సహాయం చేశారు. కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ ఆసిఫ్ దిన్,రఘు యాదవ్,గండిడ్ మండల పార్టీ అధ్యక్షులు పెంట్యా నాయక్ పాల్గొన్నారు.

గుట్టలు కనుమరుగు.. ?

- గుట్టలు తవ్వి...ఇండ్లను గట్టి
- నిబంధనలకు తిలోధకాలు
- పాలమూరు రంగారెడ్డి నిర్మాణంలో వట్టెం కనుమరుగు
- అధికారుల అలసత్వం.. నాయకులు చేతివాటం
- చారిత్రాత్మక నిర్మాణాలకు ముప్పు

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

నాగర్‌కర్నూల్ జిల్లా వట్టెం గుట్టపై చారిత్రాత్మకమైన దేవాలయం ఉంది. ఆ గుట్టు వల్లనే అది సమీప గ్రామాల ప్రజలు ఆకర్శితులువుతున్నారు.గుట్టలేకుంటే ఇక్కడ దేవాలయంతో నవోదయ పాఠశాల సైతం వచ్చేది కాదు. పాల మూరు రంగారెడ్డి ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా వట్టెం సమీపంలో రిజర్వాయరు నిర్మిస్తున్నారు. రిజర్వాయరుకు అవసరమైన మట్టిని వట్టేం గుట్టనుంచి తరలించారు. మూడు వందల ఎకరాలకు పైగా ఉన్న ఈ గుట్ట పూర్తిగా ధ్వంసమైయ్యింది. ఇదే స్థలంలో తండా వాసులకు ఇళ్ల నిర్మాణం కోసం అనుమతులు ఇచ్చారు. ఒక వట్టెం గుట్టనే కాదు ఉమ్మడి జిల్లాలో అనేక గుట్టలు మాయ మౌతున్నాయి. ఇప్పటికే రాయిపాకుల లో ఉన్న మునుల గుట్ట, ఊరుకొండ, రామగిరి గుట్టలు సగం మాయం అయ్యాయి. పాతిరెడ్డి సమీపంలో ఉన్న గుట్టను తవ్వి మట్టిని తీశారు.



మైనింగ్ శాఖ ఏమిచేస్తున్నట్లు ?

చీమ చిటుక్కుమన్నా... మైనింగ్ స్పందిస్తుందని చెబుతుంటారు. మరి వందల ఎకరాలలో మట్టిని తవ్వి గుట్టను మాయం చేస్తుంటే మైనింగ్ అధికారులకు తెలియదని పలువురు ప్రశ్నిస్తున్నారు. గుట్టను పూర్తిగా తవ్వాలంటే కేంద్ర ప్రభుత్వ అనుమతులు సైతం ఇవ్వాల్సి ఉంది. ఇవేవి పట్టించుకోకుండా గుట్టలు తవ్వుతున్న కాంట్రాక్టర్లకు సహకరించడం పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇక మైనింగ్ శాఖ ఈ జిల్లాలో ఉన్నట్లుగా కనిపించడం లేదు. ముఖ్యంగా అనేక చోట్ల ఇసుకను బహటంగానే తరలిస్తున్నారు. మైనింగ్ శాఖ ఏనాడు ఇసుక విషయంలో స్పందిచడం లేదు. ముఖ్యంగా దుందుబీనది ఉమ్మడి జిల్లాలో 100 కిలోమీటర్లు ఉంటుంది. లక్షల క్యూబిక్ మిటర్‌ల ఇసుక నిల్వ ఉంటుంది. ఇసుక ఇక్కడి ప్రతి రోజు తరలిస్తుంటారు. అయినా.. మైనింగ్ శాఖ స్పందించి. ఇక్కడి నుండేకాదు కోయిల్‌సాగర్, నెట్టెంపాడు, దేవరకద్ర, అలంపూర్ ప్రాంతాలలో ఇసుకను తరలిస్తుంటారు.వాల్టా చట్టాన్ని కాపాడే ప్రయత్నం అధికారులు చేయలేదు. ఇప్పటి కైనా వాల్టా చట్టాన్ని కాపాడి మట్టి, ఇసుక అక్రమ తరలింపును నిలిపేయాలని ప్రజాసంఘాలు కోరుతున్నాయి.

తాటి చెట్టు ఎందుకు ఎక్కుతున్నావు అంటే... దూడకు మేతకోసం అన్నట్లుగా ఉంది మన పాలకుల మాటలు. అడిగిన ప్రశ్నకు సమాధానానికి పొంతన లేకుండా పోయింది.వాల్టాకు తూట్లు పొడిచి చారిత్రాత్మక గుట్టలు మాయం చేసి మట్టిని తరలించి అదే స్థానంలో ఇళ్లను నిర్మిస్తున్నారు. మట్టిని ఎందుకు తరలిస్తున్నారంటే ఇక్కడ ఇళ్లు నిర్మాణం చేపడతామని చెబుతున్నారు. ఇది మన అధికారులు,నాయకుల మాటలు.వాల్టా చట్టం ప్రకారం కొండలు గృహలు, చెట్లు,ఇసుక వంటి కాపాడాల్సిన అధికారులే ఈ దురాఘతాలకు పాల్పడుతుంటే ప్రజలు దిక్కులు చూస్తున్నారు.

మైనింగ్ అక్రమాలు నిలిపేయాలి

మైనింగ్ శాఖ అసమర్థత వల్ల ఇసుకను అక్రమాలు చోటు చేసుకుంటున్నాయి. ఇక్కడ అక్రమాలు జరుగుతున్నా ఏ అధికారి పట్టించుకోవడం లేదు. రెవెన్యూ, పోలీసు, మైనింగ్ వారు ప్రేక్షక పాత్ర పోషిస్తున్నారు. వాల్టా చట్టంను కాపాడే ప్రయత్నాలు చేయడం లేదు. మైనింగ్ అక్రమాలను అరికట్టకపోతే గ్రామాలు నీటిఎద్దడికి గురవుతాయి. అధికారలు, ప్రజాప్రతినిధులే బాద్యత వహించాలి. సమస్య తీవ్రతరం కాకముందే నివారణ చర్యలు చేపట్టాలి.

గోవర్ధన్‌రెడ్డి, నడిగడ్డ, నాగర్‌కర్నూల్ జిల్లా

రాజకీయ చైతన్యంతోనే న్యాయం

- డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మల్లికార్జున్

నవ తెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

రాజకీయ చైతన్యం ద్వారానే తెలుగొల్లకు న్యాయం జరుగుతుందని డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పెబ్బేటి మల్లికార్జున్ అన్నారు. ఆదివారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని డీకే ఆర్ ఫంక్షన్ హాల్ లో తెనుగొల్లు రాజకీయ ఉద్యోగ జర్నలిస్టుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు ముదిరాజ్ నాయకులు మాట్లాడారు. ఆదిమ కాలం నుండి నేటిదాకా ప్రజల మద్దతు తోనే పరిపాలన నిర్వహిస్తున్నారని గుర్తు చేశారు. కాలంలో ధనవంతులుగా ఉన్నవారు ఆ తర్వాత సైన్యం ద్వారా రాజులు ఇప్పుడు ఓట్ల ద్వారా గద్దె నేక్కి పరిపాలన కొనసాగిస్తున్నారని ఆయన గుర్తు చేశారు. తెలుగు కులస్తులు ఒక వేదిక లేకపోవడం వలన వీరు రాజకీయంగా చైతన్యంగా మారలేదన్నారు. అందుకే జిల్లా కేంద్రంలో తెనుగు కులస్తులకు విజ్ఞాన వేదికగా ఉండే ఒక భవనం అవసరమన్నారు.ఇప్పటికైనా తెలుగు కులస్తులు సామాజిక ఉద్యమాలకు శ్రీకారం చుట్టాలన్నారు. కేంద్ర ప్రభుత్వం 10శాతం రిజర్వేషన్ ఎందుకిస్తుందో తెలియడం లేదన్నారు.ముందుగా జ్యోతిబాపూలే సావిత్రిబాయి చిత్రపటాలకు పూలమాలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో జటమోని నరసయ్య కిరణ్ పోల్దాస్ రాములు ప్రముఖ న్యాయవాది శ్రీనివాసులు గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ గౌరవాధ్యక్షులు బెస్త నిరంజన్, బీసీటిఏ జిల్లా కార్యదర్శి పైన్ పల్లి సర్పంచి ఆవంతి, సరస్వతి, మహేష్, డాక్టర్ శ్రీనివాసులు, సీనియర్ జర్నలిస్ట్ యాదగిరి పరిపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

తెనుగోళ్ల భవనం సాధించి తీరుతాం : కిరణ్ మార్కెట్ చైర్మన్ నాగర్ కర్నూల్

తెనుగోళ్ల కోసం బోన నిర్మాణానికి ఐదికల స్థలం వచ్చేలా చర్యలు తీసుకుంటాం. ఈ విషయంలో స్థానిక ఎమ్మెల్యేను సైతం ఎదిరించి భవన నిర్మాణ స్థలాన్నిరాబడతాం.తెనుగోలంతా ఐక్యంగా ఉండి స్థల సేకరణలో సహకరించాలి.

'రైతులు ఎవరూ రుణాలు కట్టకండి'



నవతెలంగాణ - మహమ్మదాబాద్

రైతులు ఎవరు రుణాలు కట్టకండని పరిగి మాజీ ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి ప్రజలకు తెలిపారు.ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ కార్గే,టీపీసీసీ రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు చేపట్టిన హాత్ సే హాత్ జోడో యాత్ర భాగంగా ఆదివారం జూలపల్లి గ్రామంలో ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంచారు. గత కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన పథకాలను నేడు బిఆర్ఎస్, బిజెపి పాలనలో ప్రజా వ్యతిరేక విధానాలను వివరించారు. రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వంలో సొంతింటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు, 2 లక్షల ఏకకాలంలో రైతు రుణమాఫీ, సొంత ఇంటి నిర్మాణానికి 5లక్షలు రూపాలు, వడ్డీ లేని రుణాలు ఆరోగ్యశ్రీలో ఐదు లక్షల వరకు ఉచిత వైద్యం, గ్యాస్ సిలిండర్ కి 500 రూపాయలు, ఇద్దరు వృద్ధులు ఉంటే 5 వేలు ఆర్థిక సాయం లాంటి ప్రజాసంక్షేమ పథకాలు తీసుకొస్తామని .పరిగి మాజీ ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కేఎం నారాయణ,జిల్లా ఉపాధ్యక్షులు కమతం విష్ణువర్ధన్ రెడ్డి, టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఈ రాములు, మండల సంయుక్త కార్యదర్శి రాఘవేందర్ రెడ్డి, మండల యువజన కాంగ్రెస్ నాయకుడు పవన్ కుమార్, లక్ష్మీకాంత్ రెడ్డి, నారాయణ, లక్ష్మణ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

కుక్కల దాడిలో బాలుడికి గాయాలు

నవతెంగాణ - జడ్చర్ల



వీధి కుక్కలు దాడి చేయగా బాలుడు గాయపడి సంఘటన ఆదివారం జడ్చర్ల పట్టణంలో చోటుచేసుకుంది. స్థానికుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి... పట్టణంలోని నిమ్మ బాయ్ గడ్డకు చెందిన అమన్ అనే బాలుడు మధ్యాహ్న సమయంలో ఇంటిముందు ఆడుకుంటుండగా వీధి కుక్కలు దాడి చేసి గాయ పరుస్తుండగా బాలుడు కేకలు విన్న కుటుంబ సభ్యులు బయటికి రాగా వాటిని వేయడం జరిగిందన్నారు. వెంటనే బాలుడు ఆసుపత్రికి తీసుకెళ్లి చికిత్స అందించడంతో ప్రమాదం తగ్గింది అన్నారు. మున్సిపల్ అధికా రులు ఇప్పటికైనా కుక్కలపై చర్యలు తీసుకోవాలని వాటిని తరలించాలని ప్రజల కోరుతున్నారు.

అక్షరాంజలి

నవ తెలంగాణ మహబూబ్ నగర్

విశ్వజననీ! సృష్టికర్త ప్రియ పుత్రికా
మానవజాతి వారసత్వ వారధి సంకేతమా
ప్రేమామృత యశశ్చంద్రికల సంగీతమా
అవిచ్ఛిన్న శాశ్వత జీవన ప్రాణప్రదాతా
మానవ జాతి నీ పాదాల చెంత
ప్రణమి శుభదినం
నిన్ను భద్రంగా జాతి హృదిలో
పదిల పరిచే మహోదయం
రక్త మాంసాలే నైవేద్యంగా జీవం పోసి
క్షణం క్షణం ప్రాణి కోసం తపించే మాతృత్వం
ప్రాణ ప్రతిష్ట కోసం అహోరాత్రం
అలుపెరగని ఆరాటం
నీతో సాటిరాగలదా విశ్వంలో ఏదేని దైవత్వం ?
ఓ మాతృమూర్తీ !
మానవ జాతి ప్రతిఫలంగా నీకేమిచ్చింది?
ప్రతినిత్యం ఓ దుర్భర దౌష్ట్యం
జాతి దివ్యత్వంపై దౌర్జన్యం
అమృతమయ 'అమ్మతనం' పై
దౌర్భాగ్యుల క్రూరత్వం
వేకువకై తపించే నీ పసికూనల
మసిచేసే మరణ మృదంగం
ఉదయభానుణ్ణి వధించే నరమేధం
ప్రాణబిక్ష పెట్టే వైద్యం
స్వార్థానికి బలైన మనోదౌర్బల్యం
అమ్మా! దయామయీ !
నీవు శపిస్తే విశ్వమంతా శూన్యం - మానవ సంతతి ఉనికే అంత
నీవు కరుణించి శాసించి అనుగ్రహిస్తే జగమంతా ప్రశాంతం
మేల్కొన్న మానవజాతి విచక్షణా చక్షువులు
స్త్రీ జాతి ఔన్నత్యం
పరితపించే అక్షరాంజలులు
(అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా)

కె. లక్ష్మణ్ గౌడు
విశ్రాంత ఆచార్యులు
లుంబిని మహబూబ్ నగర్
9704930509

ఏప్రిల్ 5న చలో ఢిల్లీ జయప్రదం చేయాలి : సీఐటీయూ



మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి : ఏప్రిల్ 5 లో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక కర్షక ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఢిల్లీలో కిసాన్ మజ్దూర్ సంఘర్ష ర్యాలీ నిర్వహించనున్నట్లు సీఐటీయూ రాష్ట్ర నాయకులు కిల్లె గోపాల్ ,తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం తెలంగాణ రైతు సంఘం నాయకులు ఏ రాములు అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని సీఐటీయూ జిల్లా కార్యాలయంలో మూడు సంఘాల నాయకులు జిల్లా సదసును నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలకు ప్రతిఘటనగా ఏప్రిల్ 5న చలో ఢిల్లీ నిర్వహించాలని, రైతు,వ్యవసాయ కార్మిక సంఘాల అఖిలభారత కమిటీల పిలుపునిచ్చాయన్నారు. కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులు, చట్టాలను, సౌకర్యాలను రద్దు చేస్తూ నాలుగు లేబర్ కోడ్ లు తెచ్చిందన్నారు. వ్యవసాయ కార్మికులకు ఉన్న ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే విధంగా అనేక చర్యలు చేపట్టిందని గుర్తు చేశారు.మతోన్మాదం రెచ్చగొడుతూ ప్రజల మధ్యన చిచ్చుపెట్టి పబ్బం గడుపు కుంటుందని ఆరోపించారు.గత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కడియాల మోహన్, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నలవెల్లి కురుమూర్తి, రైతు సంఘం జిల్లా కార్యదర్శి లక్ష్మయ్యలు పాల్గొని మాట్లాడారు ఈ కార్యక్రమంలో జగన్ దీప్లా నాయక్ చంద్రకాంత్, సత్తయ్య, హనుమంతు, రాములు, వర్ద గాలన్న, సాధన, మంజుల, శివ లీల, ఆండాలు, నారాయణ గౌడ్, సాయిలు,భగవంతు, వెంకటన్న, రాజు వేణుగోపాల్, రాజ్ కుమార్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే దేశం అభివృద్ధి : ఎమ్మెల్యే



నవతెలంగాణ -మహమ్మదాబాద్

వచ్చే విద్యా సంవత్సరం ప్రభుత్వ ఇంటర్మీడియట్ జూనియర్ కళాశాల ఏర్పాటు చేస్తా, సంబంధించి అన్ని విధాలుగా కసరత్తు చేస్తున్నట్లు పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలో చేసిన సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బండకాడి అశోక్ రెడ్డి, ఆయన అనుచరులతో పాటు 100 మంది పైగా పార్టీ నాయకులు పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కొరకు కేసిఆర్ పోరాడి తెలంగాణ సాధించారని స్వరాష్ట్రం ఏర్పడ్డ తర్వాత దేశంలోని తెలంగాణ అన్ని విధాల అభివృద్ధి కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, వైస్ ఎంపీపీ ఈశ్వరయ్య గౌడ్, పిఎసిఎస్సి వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణ, మాజీ ఎంపీపీ సంజీవరెడ్డి, మాజీ జెడ్పిటిసి లక్ష్మి,మాజీ ఎంపీపీ అలవేలు, సర్పంచులు పార్వతమ్మ రాజేశ్వర్, పెరికిటి వెంకట్రాంరెడ్డి, గీత, రఘు యాదవ్, ఆంజనేయులు, శమంతకమణి, ఎంపిటిసి గుల చెన్నయ్య, మహమ్మదాబాద్ మండల పార్టీ అధ్యక్షులు బిక్షపతి, మండల పార్టీ అధ్యక్షులు పెంట్యా నాయక్, హనుమంతు గౌడ్, బబ్లు నాయక్, జోగు శ్రీనివాస్, నర్సింలు ,రంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలే పట్టుకొమ్మలు

- ఎమ్మెల్సీగా ఒత్తిడికి గురవుతున్నా వైనం
- సర్పంచు నుంచి ఎమ్మెల్సీ దాకా ఎదిగాను
- ఎమ్మెల్సీ కూచుకుళ్ల దమోదర్‌రెడ్డి

నవతెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి



నాయకులు, ప్రజాప్రతినిధులు ఎవరికైనా... కార్యకర్తలే పట్టుకొమ్మలు. నేను సర్పంచు మొదలుకొని ఎమ్మెల్సీ దాక అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశాను. సొంత భూమి దారా దత్తం చేశాను. సబ్‌స్టేషన్‌లు కళాశాలల కోసం భూమి కొనుగోలు చేసి భవనాలు నిర్మించాను. ఇంత చేసిన నాకు నేటి రాజకీయాల పట్ల మానసిక వత్తడి కల్గుతోంది. ప్రోటోకాల్ ఏమో కాని కనీసం పోలీసు కేసుల నుంచి మా కార్యకర్తలను కాపాడుకోవడం లేదన్న బాద ఉంది. ఎన్ని అవమానాలు జరిగినా ప్రత్యక్ష రాజకీయాల నుండి వెనుదిరిగేది లేదని సీనియర్ రాజకీయ నాయకులు ఎమ్మెల్సీ కూచుకుళ్ల దమోదర్‌రెడ్డి నవతెలంగాణతొ అన్నారు.

నవతెలంగాణ : కుటుంభ నేపథ్యం ఏమిటి ?

కూచుకుళ్ల :మాది భూసామ్య కుటుంబం. పేదల పట్ల మా నాన్నకు అమితమైన ప్రేమ అబి .మానాలు ఉన్నాయి. మా నాన్న రామచంద్రారెడ్డి, అమ్మ కొండమ్మ మాకు 110 ఎకరాలు ఉండేది. ఇప్పుడు 30 ఎకరాలు మాత్రమే ఉంది. భూములు పేదల కోసం దారాదత్తం చేశాం.

నవతెలంగాణ : మీరు చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, సామాజిక సేవలు ఏమిటి

కూచుకుళ్ల : మాకున్న భూమిని పేదలకు పంపిణీ చేశాం. ముఖ్యంగా మా నాన్న పేరు మీద కంటి ఆసుపత్రిని ఏర్పాటు చేశాం. ఆసుపత్రికి అవసరమైన భూమిని మొత్తం మేమే ఖరీదు చేసి ఉచితంగా ఇచ్చాం. నా భార్య పేరుమీద సౌబాగ్య కాలనీ ఏర్పాటు చేసి ప్రభుత్వం చేత ఇళ్లను నిర్మించేలా కృషి చేశాను.ఇక తాడూరు మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, సబ్‌స్టేషన్ కోసం నాలుగు ఎకరాల భూమిని కొనుగోలు చేసి భవన నిర్మానాలు జరిగేలా కృషి చేశాను.

నవతెలంగాణ : మీరు చేపట్టిన పదవులేమిటి ?

కూచుకుళ్ల :నేను మొదట తూడుకుర్తి సర్పంచుగా గెలిచాను. తర్వాత సమితి వైస్‌ప్రసిడెంట్‌గా జడ్పీ చైర్మన్‌గా రెండు సార్లు ఎమ్మెల్సీగా అవకాశం వచ్చింది. ఎమ్మెల్యేగా 1999లో స్వతం త్రంగా పోటీ చేశాను. 36వేల ఓట్లు వచ్చాయి. టీటీపీ గెలిచింది. 2004లో టీఆర్ఎస్ కాంగ్రెస్ పోత్తు వల్ల టీఆర్ఎస్ నుంచి పోటీ చేసి 1440 ఓట్ల తేడాతో ఓడిపోయాను. 2006లో జడ్పీటీసీగా తాడూరు నుంచి గెలిచి జిల్లా అధ్యక్ష బాద్యతలు చేపట్టాను. 2009లో కాంగ్రెస్ నుంచి పోటీ చేసి 4000 ఓట్ల తేడాతో ఓడిపాయాను. 2012లో పోటీ చేస్తే... 48 వేల ఓట్లు వచ్చాయి. 2014లో 48 వేల ఓట్లు వచ్చాయి. 2016తో 2022లో ఎమ్మెల్సీగా గెలిచాను.

నవతెలంగాణ : మీకు పార్టీ నుండి ఎటువంటి సహకారం ఉంది.

కూచుకుళ్ల : నాకు టీఆర్ఎస్ అదిష్టానం నుంచి ఎటువంటి ఇబ్బందులేవు. రెండోసారి ఎమ్మెల్సీగా నాపేరును ఖరారు చేయకుండా సాయిచంద్ పేరు ప్రకటించారు. వెంటనే నేను సిఎం కేసీఆర్‌ను సంప్రదించగా నాకు ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చారు. అయితే ఇక్కడ నాగర్‌కర్నూల్‌లో మాత్రం ఎమ్మెల్యే నుండి వత్తడికి గురవుతున్నాను. పోలీసుల చేత మా కార్యకర్తలను బయభ్రాంతులకు గురి చేస్తున్నారు. అధికారిక కార్యక్రమాల్లో ప్రోటో కాల్ పాటించడం లేదు. ముఖ్యంగా ఎమ్మెల్సీ నిధులు సైతం ఎమ్మెల్యే అనుమతుల చేత ఖర్చు చేయాల్సి వస్తోంది. ఈసారి నాకుమారుడు సైతం రాజకీయాలలో చురుకుగా పాల్గొంటున్నారు.అదిష్టానం అవకాశం ఇస్తే... వచ్చే ఎన్నికల్లో కూచుకుళ్ల రాజేశ్‌రెడ్డి టీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేస్తారు. గతంలో మా కుటంబాన్ని అదరించినట్లుగానే కుమారుడు రాజేష్‌రెడ్డిని దీవించాలని కోరుతున్నాను.

ఇంటింటికీ రాహుల్ గాంధీ సందేశం



మహబూబ్ నగర్ : కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ సందేశాన్ని ఇంటింటికి తీసుకెళ్తున్నామని పీసీసీ ఉపాధ్యక్షులు కొత్వాల్ అన్నారు.మహబూబ్ నగర్: పట్టణంలోని 12.26వ. వార్డ్ లో అజీజ్ ,పిర్ మమద్. అలిం., ఆధ్వర్యంలో ఆదివారం ఏఐసీసీ, టీపీసీసీ ఆదేశాల మేరకు హాత్ సే హాత్ జోడయాత్ర చేపట్టారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు. టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఓబేదుల కొత్వాల్. సంజీవ్ ముదిరాజ్ ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు వార్డులోని గడపగడపకు తిరుగుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వల వైఫల్యాలను, కాంగ్రెస్ పార్టీ ప్రణాళికను, రాహుల్ గాంధీ సందేశాన్ని ప్రజలకు వివరించి కరపత్రాలు అందజేశారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల పాలనలో ప్రజలు విసుకు చెందారని గతంలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి తప్ప ఈ ప్రభుత్వాలు నేడు ప్రజలకు చేసింది ఏమీ లేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు తెచ్చిన పథకాలను నేడు అమలు చేస్తూ కొందరు నాయకులు గొప్పలు చెప్పుకుంటున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో: జిల్లా నాయకులు. చంద్ర కుమార్ గౌడ్. బెక్కరీ మధుసూదన్ రెడ్డి. సిరాజ్ కాద్రి. మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు వసంత. లక్ష్మణ్ యాదవ్, సాయిబాబా, జహీర్ అక్తర్, సుభాష్ కత్రి, ఎర్రుల నాగరాజు. అజ్మత్ అలీ. శ్రీనివాస్ గౌడ్. రాములు యాదవ్. ఫాయాజ్. అబ్దుల్ హక్. కృష్ణయ్య. తాహెర్. సల్మాన్. సంగీత శంకర్.మురళి గౌడ్. శ్రీహరి నాయక్. ఫారుక్. ఏనుగొండ మల్లేశ్, అబ్బుబకర్, అలీ, వెంకటలక్ష్మి, సహజ, సుజాత, వివిధ విభాగాల కాంగ్రెస్ అధ్యక్షులు, టౌన్ కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

భయం.. భయం

- కూలిపోతున్న పాఠశాల
- బిక్కుబిక్కుమంటున్న విద్యార్థులు
- హరిజనవాడ పై చిన్న చూపు ఎందుకు ?
- 38 మంది విద్యార్థులున్న వసతులు సున్నా

నవతెలంగాణ- జడ్చర్ల

ఉరుకుల పరుగుల సమాజంలో అత్యంత వేగంగా చదువుకుంటేనే అవకాశాలు లభిస్తాయి.. ప్రైవేట్ కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో ఆంగ్ల బోధన ప్రారంభించిన దళితవాడల విద్యార్థులకు అది అందని ద్రాక్ష గానే మిగిలింది... ప్రభుత్వ పాఠశాల అంటే ఒక మోడల్ పాఠశాలగా గొప్పలు చెప్పుకుంటున్న పాలకులు తలలు దించుకునే విధంగా జడ్చర్ల పట్టణంలోని హరిజనవాడ ప్రాథమిక పాఠశాల మారింది. మాజీ మంత్రి ప్రస్తుతం ఎమ్మెల్యే డాక్టర్ లక్ష్మారెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న జడ్చర్ల నియోజకవర్గం లో అందులోనూ జడ్చర్ల పట్టణంలో నడుస్తున్న హరిజనవాడ ప్రాథమిక పాఠశాల భవనం కూలిపోయి ఉన్న రెండు గదులు శిథిలావస్థలో ఉండగా దాదాపు 38 మంది విద్యార్థులు బిక్కుబిక్కుమంటు ఉదయం పూట చెట్ల కింద మధ్యాహ్న సమయం పెచ్చులు డుతున్న గదులలో చదువులు కొనసాగిస్తున్నారు. మన ఊరు మన బడి అని లక్షల రూపాయలు ఖర్చు చేసి సంఖ్య ఎక్కువగా ఉన్న పాఠశాలలకు ప్రాధాన్యమిస్తూ అధికారులు సైతం హరిజనవాడ పేద విద్యార్థులకు అన్యాయం చేస్తున్నారన్నంలో ఎలాంటి సందేహం లేదు. చదువుతో ముందుకు సాగాలనుకునే పేదలకు ప్రైవేటు పాఠశాలలో ఫీజులు కట్టి స్తోమత లేకుండా ప్రభుత్వ పాఠశాలలో ఆంగ్ల మీడియం ఉందని అక్కడికి పంపిస్తున్న ఐదు తరగతులకు గాను నాలుగు గదులు ఉండి కేవలం రెండు గదులు మాత్రమే కొద్దికొద్దిగా బాగున్న మిగతా గదులు కూలిపోయి శిథిలావస్థలో ఉన్నా కూడా పట్టించు కునే నాథుడే కరువయ్యాడు. తాను మంత్రిగా ఉన్నప్పుడు డాక్టర్ లక్ష్మారెడ్డి దేశానికి ఆదర్శంగా ప్రభుత్వ ఆసుపత్రులను తీర్చిదిద్దిన ఒక ప్రభుత్వ పాఠశాలను మాత్రం పట్టించుకో లేకపో యారని దళితులంటే ఎందుకింత వివక్ష అని కొందరు కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్థానిక నాయకులు ఎమ్మె ల్యే లక్ష్మారెడ్డి పట్టణంలోని హరిజనవాడ ప్రాథమిక ఉన్నత పాఠశాలలను సందర్శించి వసతులు కల్పించాలని బీద విద్యార్థులకు కనీస చదువులు అందే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



రెండు గదులు ఇస్తే చాలు

దాదాపు 35 మంది విద్యార్థులు ప్రస్తుతం విద్యనభ్యసిస్తుండగా భవనం పాతది కావడంతో శిథిలావస్థలో ఉండడం వల్ల విద్యార్థులను కొద్దిసేపు బయట కూర్చోబెట్టి పాఠాలు చెప్పడం జరుగుతుంది. పాఠశాలకు రెండు కొత్త గదులు నిర్మించి ఇస్తే ఎంతో బాగుంటుంది. పాఠశాల ఉడిచేందుకు స్వీపర్ కూడా లేరు. విద్యార్థులకు మూత్ర విసర్జనకు బాత్రూం కూడా లేకపోవడం ఇబ్బందులు పడుతున్నారు.

మాధవి ,బీ హెడ్మాస్టర్





సీసీరోడ్డు పనులకు భూమిపూజ

నవతెలంగాణ - పెబ్బేరు

పెబ్బేరు పురపాలక పరిధిలోని ఐదవ వార్డులో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఆదివారం మున్సిపల్ చైర్ పర్సన్ ఎద్దుల కరుణశ్రీసాయి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ సహకార మార్కెటింగ్ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పెబ్బేరు పట్టణంపై ప్రత్యేక శ్రద్ధ వహించి అభివృద్ధి పరుస్తున్న తరుణంలో తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ నిధులు రూ.15 లక్షల తో సీసీరోడ్డు పనులు చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ కర్రెస్వామి, 5వ వార్డు కౌన్సిలర్ గోపిబాబు, 6వ వార్డు కౌన్సిలర్ రామకృష్ణ, రమేష్ నాయుడు, నాయకులు సత్యనారాయణ, వేణుయదవ్, నాగిరెడ్డి, రమేష్ గౌడ్, మన్యం, స్వామి, రాజు, శ్రీను, భగవంతు, సాయులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వార్షికోత్సవం



వనపర్తి : పట్టణ శివారులో తిరు మలయ గుట్ట సమీపంలోని రేడియంట్ పాఠశాల వార్షికోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికీ ముఖ్య అతిథిగా వనపర్తి మున్సిపల్ చైర్మన్ ఏ. గట్టుయాదవ్, పెద్ద గూడెం సర్పంచ్ ,కే. కోండన్న, బీ.ఆర్.ఎస్. వనపర్తి అధ్యక్షుడు మాణిక్యం, సాహితీ కళావేదిక అధ్యక్షుడుశంకర్‌గౌడ్, పెద్దగుడెం మాజీ సర్పంచ్ జానకి కొండన్న, బీచ పల్లి యాదవ్, పాఠశాల యాజమాన్యం.జీ.కౌసల్య, డైరెక్టర్స్ హాజర య్యారు. హెచ్ ఎం బొబ్బిలి షణ్ముకీ ఆధ్వర్యంలో నిర్వహించారు. విద్యార్థి, విద్యార్థి నులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులని ఆకట్టుకున్నాయి.

రిజర్వాయర్లకు.. 'గ్రీన్‌సిగ్నల్'

- గణపసముద్రానికి రూ.55 కోట్లు
- బుద్దారం రిజర్వాయర్ కు రూ.42.2 కోట్లతో పనులు
- ఫలించిన మంత్రి నిరంజన్ రెడ్డి కృషి

నవ తెలంగాణ - వనపర్తి

గణపసముద్రం, బుద్దారం రిజర్వాయర్లకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ రిజర్వాయర్లకు నిధులను విడుదల చేస్తూ జీవోలు జారీ చేసింది. ఫలితంగా తన కృషి ఫలించిందని నియోజకవర్గ ఎమ్మెల్యే, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి కృషి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 760 ఏళ్ల క్రితం కాకతీయుల కాలంలో గణపసముద్రం నిర్మాణం చేపట్టడం జరిగిందని మంత్రి పేర్కొన్నారు.గణప సముద్రం నిర్మాణాన్ని ఆదర్శంగా తీసుకుని వనపర్తి చుట్టూ సప్తసముద్రాలను వనపర్తి రాజులు నిర్మించారని తెలిపారు. తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ విలీనం తర్వాత పాలకుల నిర్లక్ష్యంతో గణపసముద్రం శిథిలావస్థకు చేరుకుందని వివరించారు. ఒకప్పుడు రైతులకు ఆసరాగ నిలిచిన గణపసముద్రం సమైక్య రాష్ట్రంలో కనీస మరమ్మతులకు నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడిగా ఉన్నప్పుడు ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి గణపసముద్రానికి మరమ్మతులు చేయించి కల్వకుర్తి ఎత్తిపోతల కాలువకు అనుసంధానం చేయించినట్లు మంత్రి పేర్కొన్నారు. 36 ఏళ్ల తర్వాత కృష్ణా నది నీళ్లతో మండువేసవిలో గణపసముద్రం అలుగుపారించామని తెలిపారు. గత ఐదేళ్లుగా గణపసముద్రం నిండుకుండలా ఉంటూ అలుగుపారుతున్నదన్నారు. గణపసముద్రం రిజర్వాయర్ లో భూములు నష్టపోతున్న రైతుల సమస్యకు పరిష్కారం చూపడంతో పాటు దాదాపు పదివేల ఎకరాలకు సాగునీరుకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకున్నామని మంత్రి పేర్కొన్నారు. ప్రకృతి రమణీయంగా గణప సముద్రాన్ని తీర్చిదిద్దడంతో పాటు మరో 500 ఏళ్ల వరకు బహుళార్థసాధకంగా ఉండడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామన్నారు. చరిత్రలో నిలిచిపోయే విధంగా గణపసముద్రం పునరుద్ధరణ పనులతో పాటు బుద్దారం రిజర్వాయర్ పనులు ఏకకాలంలో చేపట్టేవిధంగా ప్రభుత్వ ఉత్తర్వులు విడుదల చేసిందని గుర్తు చేశారు.గణపసముద్రం పునరుద్ధరణ, బుద్దారం రిజర్వాయర్ నిర్మాణంతో పశుపక్షాదులు, చేపలకు శాశ్వత వనరులు ఏర్పడ్డాయని ఆనందం వ్యక్తం చేశారు. గట్టుకాడిపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయానికి గణపసముద్రం కిరీటంలా, మకుటాయమానంలా నిలుస్తుందని అభివర్ణించారు. పనులు శరవేగంగా పూర్తిచేసి రైతులకు అందుబాటులోకి తెస్తామన్నారు. గణపసముద్రం, బుద్దారం రిజర్వాయర్ పనులను ఆమోదిస్తూ ప్రభుత్వం జీఓ విడుదల చేసిన నేపథ్యంలో సీఎం కేసీఆర్‌కు రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

యువకుల రక్తదానం

- జిల్లా రెడ్‌క్రాస్ పాలకవర్గసభ్యులు



నవతెలంగాణ - వనపర్తి

నిస్వార్థ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో జిల్లా రెడ్ క్రాస్‌కు యువకులు రక్తదానం చేశారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని జిల్లా రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రక్తనిధి కేంద్రంలో రక్త నిలువలు సజావుగా లేవని రెడ్ క్రాస్ ద్వారా తెలిసిన వెంటనే నిస్వార్థ ఆర్గనైజేషన్ సభ్యులు/ యువత ముందుకొచ్చి స్వావలంబనగా రక్తదానం చేశారని జిల్లా రెడ్‌క్రాస్ పాలక వర్గ సభ్యులు వారిని అభినందించారు. రక్తనిలువలు లేని సమయములో యువకులు స్వచ్ఛందంగా రక్త దానం చేయడం హర్షించదగ్గ విషయమని, వీరిని స్ఫూర్తిగా తీసుకొని అర్హులైన యువతీ యువకులు ముందుకు వచ్చి స్వచ్ఛందంగా రక్తదానం చేసి రక్తం అవసరమున్న వారిని ఆదుకోవాలని వారు సూచించారు.కార్యక్రమ ంలో అరవింద్, పీసంతోష్ ఎం.రవి, బీ. మల్లేష్, ఎ, మల్లేష్, ఓ. లోకేష్, పీ. లోకేష్, సాంకేతిక నిపుణులు శ్రీనివాసులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా అ'పూర్వ' సమ్మేళనం



ఆత్మకూరు : మండలంలోని తిప్పుడంపల్లి గ్రామంలో పూర్వవిద్యార్థుల సమ్మేళనాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉన్నత పాఠశాల ఆవరణలో 2002-03 విద్యా సంవత్సరానికి 10వ తరగతి విద్యార్థులు తమ ఉపాధ్యాయులను పాఠశాలకు ప్రధాన ద్వారం నుంచి వేదికవరకు పూలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వేదికపై విద్యార్థులు గతంలో తమతమ జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులను విద్యార్థులు ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు రాఘవరెడ్డి, శంకర్, గిరి , నరసింహ చారి, చక్రవర్తి ,గౌరీ, విద్యార్థులు శ్రీనివాసులు, సత్యం, వెంకటేశ్వర్లు, వల్లప్ప, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

హామీలను విస్మరించిన రాష్ట్రప్రభుత్వం

- కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంజయ్య యాదవ్



కొత్తకోట : గత ఎన్నికల సందర్భంగా సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమయ్యారని కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంజయ్య యాదవ్ విమర్శించారు. ఆదివారం పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ రెండోసారి అధికారంలోకి వస్తే రైతులకు లక్ష రుణమాఫీ చేస్తానని అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు మొండిచేయి చూయించిన ఘనత టీఆర్ఎస్ ప్రభుత్వానికి దక్కుతుందని మండిపడ్డారు. ధరణి అన్నదాతలను ఎన్నో ఇబ్బందులకు గురి చేస్తుందని అభిప్రాయపడ్డారు. రెండోసారి అవకాశం ఇవ్వండి దళితులకు మూడు ఎకరాల భూమితో పాటు ఇంటికో ఉద్యోగం ఇస్తానని ఇప్పుడు వాటి ఊసేత్తడం లేదన్నారు. బీజేపీ 18 రాష్ట్రాల్లో అధికారంలో ఉండి సర్పంచ్ నుంచి ఎమ్మెల్యేలు, మంత్రుల వరకు ఒక్క అవినీతి లేదన్నారు. కాలేశ్వరం ప్రాజెక్టుల్లో భారీ అవినీతి చేసి కల్వకుంట్ల కుటుంబం తెలంగాణలో అవినీతికి కేరాఫ్ అడ్రస్‌గా నిలిచిందన్నారు. ధనిక రాష్ట్రమైన తెలంగాణకు నాలుగు లక్షల కోట్ల అప్పులు చేసిన ఘనత కేసీఆర్‌కు దక్కుతుందన్నారు. కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు మద్దిగట్ల శ్రీనివాస్ రెడ్డి, ఎస్ వెంకట్ రెడ్డి వెంకటేశ్వర్లు, బీచుపల్లి నాయుడు, జ్ఞానేశ్వర్,రామన్ గౌడ్, రాములు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ సంస్థలన్నీ ప్రైవేటు పరం

- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జయలక్ష్మి

నవతెలంగాణ - వనపర్తి

బీజేపీ అధికారంలోకి వచ్చాక ప్రభుత్వ సంస్థలన్నీ ప్రైవేటు పరం అవుతున్నాయని , కేంద్ర విధానాలన్నీ ప్రజా వ్యతిరేకమే అని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జయలక్ష్మి అన్నారు. ఆదివారం సీఐటీయూ వనపర్తి ఆఫీస్ ఆవరణలో సీఐటీయూ తెలంగాణ రైతు సంఘం, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కార్మిక, కర్షక మైత్రి సదస్సు డీ బాల్ రెడ్డి, ఎం రాజు, ఎస్ రాజు అధ్యక్షత నిర్వహించారు. ఈ సదస్సుకు సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు హాజరై మాట్లాడారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం, ప్రభుత్వ రంగ సంస్థలంతా కూడా ప్రైవేటు పరం చేయడం ప్రైవేటీకరణకు ఎక్కువ మొగ్గు చూపటం, ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేయడం మూలంగా ప్రజాధనంతో నిర్మితమైన ప్రభుత్వ సంస్థలు, ఈ రోజు కార్పొరేట్ సంస్థలకు ఆదాయాన్ని ఇచ్చే విధంగా ఉన్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రైవేటు రంగాన్ని ప్రోత్సహించడం మూలంగా ఉద్యోగుల ను తొలగించటం, కనీస వేతనాలను అమలు చేయకపోవడం, ఔట్‌సోర్సింగ్, కాంటాక్ట్ బేస్ ల కింద అతి తక్కువ వేతనాలతో కార్మికుల చేత వెట్టి పని చేయించుకుంటా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర చట్టం తెస్తామని నాడు రైతు సంఘాలకు ఇచ్చిన హామీని తుంగలో తొక్కి కార్పొరేట్ సంస్థలకు భూములను అప్పజెప్పడానికి కుటిల ప్రయత్నాలు చేస్తా ఉందన్నారు.కేంద్ర ప్రభుత్వం ఇటీవల గ్యాస్ సిలిండర్ల ధరలను పెంచి పేదలను నడ్డి విరిచిందని పేర్కొన్నారు. పెట్రోల్, డీజిల్ ధరలను నిరంతరం పెంచుకుంటూ ప్రజలపై బారాలను పెంచుతూ కార్పొరేట్ సంస్థలకు ప్రజల సొత్తును అప్పణంగా అప్పచెప్పే విధంగా కేంద్ర ప్రభుత్వం పాలన కొనసాగుతోందన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి బడ్జెట్లో నిధులను తగ్గించి వ్యవసాయ కూలీలకు పనులు లేకుండా చేసిందన్నారు. ఇప్పటికే జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం కింద పనిచేస్తున్న వాచర్లకు మూడు నెలల వేతనాలను ఇవ్వలేదని, అదేవిధంగా గత ఆర్థిక సంవత్సరంలో పనిచేసిన వ్యవసాయ కూలీల కూలి డబ్బులు ఇప్పటికి చెల్లింపు చేయలేదని వాపోయారు. ఉపాధి హామీని పూర్తి నిర్వీర్యం చేయడానికి కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నుతా ఉందని పేర్కొన్నారు. కార్మిక, రైతు వ్యవసాయ కార్మికుల చే ఏప్రిల్ 5న లక్షలాదిమందితో ఢిల్లీలో గొప్ప ప్రదర్శన ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ర్యాలీకి కార్మిక , కర్షకులు వేలాది మంది పాల్గొని కేంద్ర ప్రభుత్వ విధానాలను వెనక్కి తీసుకునేలా ప్రజలందరూ సమైక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. కార్మిక కర్షక నాయకులు వనపర్తి జిల్లాలో అన్ని మండలాలలో అన్ని గ్రామాలలో ఇంటింటికీ తిరిగి బీజేపీ ప్రజావ్యతిరేక విధానాలను ఎండగడుతూ ప్రచారం చేసి బీజేపీ ప్రభుత్వం కుటిల యత్నాలను బట్టబయలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ సదస్సులో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మేకల ఆంజనేయులు , తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పరమేశ్వర చారి ,సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీహరి, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఆర్ఎం రమేష్, సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు నిక్సన్, ఎం వెంకటయ్య మద్దిలేటి , ప్రజా సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



బాల మేధావులు



నవతెలంగాణ - ఆత్మకూరు

ఇటీవల ఆత్మకూరు పట్టణంలో నిర్వహించిన విద్యా వైద్యానికి ప్రదర్శనలు విద్యార్థులు తమ మేథస్సు ఉపయోగించి ప్రదర్శనలు నిర్వహించిన విషయం విధితమే. విద్యార్థులు చేసిన వివిధ ప్రయోగాలను వివరిస్తూ..

సౌర వ్యవస్థ :



వీటిని తెలియపరిచేందుకు ఒక బల్ల పరుపుపై టేబుల్ పై సూర్యుడు సూర్యుడు చుట్టూ గ్రహాలు వాటి దూరానికి అనుకూలంగా గ్రహాలు తిరిగే విధానాన్ని బట్టి వృత్తాకా రంగా తిరిగే విధానాన్ని ఏర్పాటు చేసి వివరంగా ప్రదర్శ నలు చేపట్టారు. సూర్యుడు దాదాపు 450 కోట్ల సంవత్సరాలవుతుందని, గ్రహాలు నెప్ట్యూన్, గురుడు , ఇవి సూర్యుని చుట్టూ తిరిగే వ్యవస్థ, బుధుడు, శుక్రుడు, యూరెనియయం, వృత్తాకారంగా సూర్యుని చుట్టూ తిరిగే విధానాన్ని విద్యార్థులు శ్రీవాణి శివతేజ ,కృష్ణ , నితిన్ సాగర్ వివరించారు.

అగ్నిపర్వతాలు :

అగ్నిపర్వతాలలో శిలా ద్రవం ఏర్పడే విధానాన్ని వివరించారు.అగ్నిపర్వతల్లో హవాయి శంకుఆకారంలో ఉండే అగ్నిపర్వతం తీసుకోవడం జరిగే వివరణ భూమి ఉపరితలం క్రింద శిలాద్రవం ఒక గది నుంచి ఏర్పడి అది తేలికద్వారా వేడి లాభ ఆజ్ఞ పర్వతంలా ఊబికి వచ్చి వాయు వులు ఒత్తిడితో బయటకువచ్చే విధానాన్ని వివరించారు. ఈ ప్రాజెక్టును ఆరో తరగతి విద్యార్థులు సాయి జస్వంత్, పురుషోత్తం, కరుణాకర్ వివరించారు.

కిడ్నీ వ్యవస్థ :

మానవ శరీరంలో రక్తాన్ని శుభ్రం చేసి మూత్రం తయారు చేసి శరీరం నుంచి మూత్రాన్ని మూత్రంనాళం ద్వారా బయటికి పంపే విధానాన్ని విద్యార్థులు , ప్లాస్టిక్ పైపులు ద్వారా ప్రత్యేకంగా మాదిరి తయారు చేసి దాని ద్వారా జరిగే విధానాన్ని తెలియజేశారు. కిడ్నీ 10 సెం టీమీటర్లు పొడవు, 5 సెంటీమీటర్లు ,వెడల్పు 4 సెంటీ మీటర్లు ఉంటుందని, శరీరంలో రెండు కేజీలు బరువు ఉంటాయని, ప్రతి కిడ్నీ ప్రతిరోజు 120 లీటర్ల రక్తాన్ని శుభ్రం చేస్తుందని 9వ తరగతి విద్యార్థులు జవేరియా సిద్ధిక్ష, శయేస్తఅఫ్జల్, వివరించారు.

సౌర విద్యుత్తు :

సోలార్ లైట్లు సోలార్ ప్యానల్ ద్వారా సూర్యరశ్మిని గ్రహించి ప్రత్యక్ష విద్యుత్ ప్రవాహంగా మారుస్తున్న విధానాన్ని విద్యార్థులు వివరించారు. సోలార్ ప్యానల్ ఇన్వర్టర్లు శక్తిని గ్రహిస్తాయి ఆ శక్తిని బ్యాటరీలు ఆదా చేసు కుని సౌర ఘటల ద్వారా చేరే విద్యుత్ ఎలక్ట్రాన్లుగా మారి ధనాత్మకంగా చేపట్టి పగటిపూట బ్యాటరీ ద్వారా చార్జర్ అవు తాయి. చీకటిగా మారడంతో సౌరఘటలు బలహీనంగా మారి సూర్యరశ్మిగా మార్చడం ఆపేస్తుంది .అనేక ఉద్గార డెమోర్లతో రూపొందించిన కాంతిని ఆన్ చేస్తుంది. ఈ ప్రక్రి యలో రోజువారీగా చక్రం మాదిరి పునరావృతమవుతుంది. ఈ విధంగా సౌర లైట్లు వెలగడాన్ని బ్యాటరీ చిన్న లైట్లకు ప్రత్యేకంగా బోర్డుపై ఏర్పాటు చేసి ఆరో తరగతి విద్యార్థులు నిహారిక ,ప్రవళిక ప్రశాంతిలు వివరించారు.





సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

- రాష్ట్ర ఉపాధ్యక్షులు పుట్ట ఆంజనేయులు

నవతెలంగాణ - పానగల్

కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి పుట్ట ఆంజనేయులు డిమాండ్ చేశారు. ఆదివారం పానగల్ మండలం గోగులాపురంలో హమాలీలు, భవన నిర్మాణ కార్మికుల జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రాములు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆంజనే యులు మాట్లాడుతూ హమాలీ కార్మికులు, భవన నిర్మాణ కార్మికులకు వెల్ఫేర్ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. ప్రమాదంలో మృతి చెందిన కార్మిక కుటుంబాలకు ప్రమాద భీమ పథకం రూ.10 లక్షలు స్కీమ్ ఏర్పాటు చేయాలన్నారు. సాధారణ మరణానికి ఐదు లక్షలు ఇవ్వాలని పేర్కొన్నారు. కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయన్నారు. కార్మికుల సమస్యల సాధనకు కార్మికులు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాజు , రామకృష్ణ , రాములు తదితరులు పాల్గొన్నారు.



సబ్‌స్టేషన్ పనులు పూర్తి చేయాలి

- సర్పంచ్ తుకారం నాయక్

నవ తెలంగాణ - ఆత్మకూరు

మండలంలోని బాలకిష్టాపూర్ శివారులో నిర్మిస్తున్న 34/11 కేవీ సబ్ స్టేషన్ పనులను పూర్తి చేయాలని సర్పంచ్ తుకారాం నాయక్ కోరారు. ఆదివారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ గ్రామ శివారులో ఈ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు కోసం ఎకరా భూమిని కేటాయించినట్లు పేర్కొన్నారు. దాదాపు 90 శాతం పూర్తి పనులు పూర్తి కావాల్సి వస్తున్నా. మిగతా పనులు మధ్యలోనే నిలిపివేశారని ఆవేదన వ్యక్తం చేశారు. అట్టి పనులను వెంటనే పూర్తి చేయాలని కోరారు. ట్రాన్స్ ఫార్మర్ ద్వారా బాలకృష్టాపురం, తండా, గోపెన్ పేట ,పిన్నంచర్ల తదితర గ్రామాలకు విద్యుత్ సరఫరా అవుతుందన్నారు.



ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుతో విద్యుత్ అంతరాయం లేకుండా ఉంటుందని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు చొరవ తీసుకొని సబ్‌స్టేషన్ పనులు పూర్తి చేయాలని కోరారు. "సబ్ స్టేషన్ నిమిత్తం సామాగ్రీ రావాల్సి ఉందని, వివిధ సామాగ్రి, ట్రాన్సార్మర్ అందుబాటులో లేనందున తెప్పిస్తున్నామని తెలిపారు. పనులు త్వరలో పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

- జూరాల సర్పంచు ఎండీ మహిమూద (ఇంటర్వ్యూ)



ఆత్మకూరు : గ్రామంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని సర్పంచ్ ఎండీ మహిముద తెలిపారు. నవతెలంగాణ సర్పంచ్‌ను ఇంటర్వ్యూ చేయగా.. పలు విషయాలు వెల్లడించారు...

నవ తెలంగాణ : గ్రామంలో ఓటర్ జనాభా ఎంత?

సర్పంచ్ : 1786మంది ఓటర్లు

నవతెలంగాణ: ఎన్ని వార్డులు ఉన్నాయి ?

సర్పంచ్ : 10 వార్డులు ఉన్నాయి.

నవతెలంగాణ : ఇదివరకు మీరు ప్రజాప్రతినిధిగా కొనసాగారా?

సర్పంచ్ : గతంలో ఎంపీటీసీగా, ప్రస్తుతం సర్పంచ్‌గా కొనసాగుతున్నా.

నవతెలంగాణ : గ్రామంలో వైకుంఠధామాలు, క్రీడా ప్రాంగణాలు పూర్తయ్యాయా?

సర్పంచ్ : రెండు పూర్తయినవి.

నవతెలంగాణ : గ్రామంలో వైద్య సేవలు ఏ విధంగా ఉన్నాయి?

సర్పంచ్ : 15 రోజులకోసారి వైద్యసిబ్బంది గ్రామానికి వచ్చి జీపీ లేదా బీసీ కమిటీ హాల్‌లో వైద్య సేవలందిస్తారు.

నవతెలంగాణ: గ్రామంలో ఎన్నో తరగతి వరకు విద్య కొనసాగుతున్నది?

సర్పంచ్ : 10వతరగతి వరకు విద్యాభ్యాసం కొనసాగుతుంది.

నవ తెలంగాణ : గ్రామంలో అంగన్వాడీ కేంద్రాలు ఎన్ని ఉన్నాయి?

సర్పంచ్ : గ్రామంలో రెండు అంగన్‌వాడీ కేంద్రాలున్నాయి.

నవతెలంగాణ : సర్పంచ్‌గా ఎన్నికైన తర్వాత చేసిన అభివృద్ధి ఏమిటి?

సర్పంచ్ : ఇదివరకు ఆరు సీసీరోడ్లు వేశాం. డ్రైనేజీలు,30 స్తంభాలు కొత్తవి ఏర్పాటు చేశా.వీధిదీపాలు ఏర్పాటు చేయడం జరిగింది. గ్రామంలో ఆంజనేయ స్వామి గుడి అభివృద్ధికి కృషి చేశా. జెడ్పీహెచ్‌ఎస్‌కు రెండు గదులు నిర్మించాం. ప్రస్తుతం "మన ఊరు మనబడి"క్రింద ఎంపికైంది. ప్రస్తుతం పనులు కొనసాగుతున్నాయి.

నవతెలంగాణ : ఇంకాఏమైన అభివృద్ధి చేయాల్సి ఉందా..?

సర్పంచ్ : గ్రామంలో సీసీరోడ్లు, డ్రైనేజీ నిర్మించాల్సి ఉంది . సబ్ స్టేషన్ మంజూరైనది, పనులను పూర్తి చేయాల్సి ఉంది.

తీగలు ఇలా..!



ఆత్మకూరు : ఆత్మకూరు పట్టణంలోని అమరచింత వెళ్లే దారిలో సాయిబాబా దేవాలయం ఎదురుగా ఏర్పాటు చేసిన విద్యుత్ స్తంభానికి , విద్యుత్ తీగలకు చెట్టు తీగలు అలుముకొని స్తంభం కనబడకుండా చెట్టు తీగలే స్తంభంలా దర్శన మిస్తున్నాయి. చెట్టు తీగలవేర్లు స్తం భానికి, విద్యుత్ తీగలకు అల్లుకు పో యి ప్రమాద భరితంగా మారాయి. ఇది వరకు ఈ ప్రాంతంలో ఎదు రుగా ఉన్న ట్రాన్స్‌ఫా ర్మర్‌లో నిప్పులు చెలరే గినట్లు ఆ ప్రాంతవాసులు తెలిపారు. విద్యుత్ తీగలకు చెట్టు తీగ లు అల్లు కుపోవడంతో ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందోనని స్థానికులు పే ర్కొం టున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి విద్యుత్ స్తంభానికి, తీగలకు అల్లుకున్న చెట్టుతీగలను తొలగించి జరుగబోయే ప్రమాదాలను నివారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

కాంగ్రెస్‌లో చేరిక



ఆత్మకూరు : స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు ప్రశాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన యూనిస్ , టీ స్టాల్ ఖజా, అబ్దుల్లా, సమీర్, కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి ఘనంగా ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పరమేష్ , పట్టణ అధ్యక్షుడు నల్లగొండ శ్రీనివాసులు, జిల్లా నాయకులు మొగిలి గంగాధర్ గౌడ్, రేచింతల విష్ణువర్ధన్ రెడ్డి, బీసీ సెల్ నాయకులు గాండ్ల రఘు, మొబైల్ ఖాజా ,నిరంజన్, ఈర్లదిన్నె శ్రీనివాసులు , షబ్బీర్, తిత్తుల చెన్నయ్య, హరీష్ గౌడ్ మూలమల్ల రాజశేఖర్ రెడ్డి ,కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

ఆత్మకూర్ : మండలంలోని మూలమల్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చంద్రన్న మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు కే ప్రశాంత్ రెడ్డి గ్రామానికి చేరుకొని ఆయన భౌతికకాయంపై పుష్పగుచ్చం ఉంచి నివాళులర్పించారు. బాధిత కుటుంబానికి సంతాపం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షు లు పంమేష్,నాయకులు అజయ్ కుమార్ రెడ్డి, ఆత్మకూరు పట్టణ అధ్యక్షుడు నల్లగొండ శ్రీనివాసులు,బీసీసెల్ మండల నాయకులు గాండ్ల రఘు, జిల్లా నాయకులు మొగిలిగంగాధర్‌గౌడ్, మండలంలోని వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



బీజేపీ మతతత్వ విధానాలను ఎండగట్టాలి



నవతెలంగాణ- కల్వకుర్తి

కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ మతతత్వ విధానాలను ప్రతి ఒక్కరూ ఎండగట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శి పర్వతాలు అన్నారు. ఆదివారం కల్వకుర్తి పట్టణంలోని సిపిఎం కార్యాలయంలో తాలూకా స్థాయి ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. మతతత్వ విధానాలతో ప్రజల మధ్య చిచ్చుపెట్టి ఓట్లు దండుకునేందుకు బిజెపి నాయకులు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రంలో వారి కుట్రలను చిట్టి కొట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. మతతత్వ విధానాలను ప్రజల వివరించేందుకు రాష్ట్రవ్యాప్తంగా సిపిఎం బస్సుయాత్ర నిర్వహిస్తామని అన్నారు. దేశవ్యాప్తంగా దళితులు మైనార్టీలపై దాడులు పెరిగిపోతున్నాయని విమర్శించారు. ఈనెల 15 నుంచి 30వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా బడ్జెట్కు వ్యతిరేకంగా పోరాటాలు ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు చింత ఆంజనేయులు, భూ షమోని ఆంజనేయులు, ఏపీ మల్లయ్య, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఉమామహేశ్వర ప్రాజెక్టు ప్రారంభమెప్పుడు?



నవతెలంగాణ - బల్మూరు

తెలంగాణ రాష్ట్రం వచ్చి పదేళ్లు కావస్తున్న బలుమూరు మండలానికి నిర్మాణం చేస్తామన్న ఉమామహేశ్వర ప్రాజెక్టు ఇంకా ప్రారంభం ఎప్పుడు అవుతుందని, ఈ ప్రాంత రైతులకు నీరు ఎప్పుడు అందుతుందని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దేశ్యనాయక్ తెలంగాణ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఆదివారం మండల కేంద్రంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సమావేశం కామ్రేడ్ లాల్ మహమ్మద్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ఆయన హాజరై మాట్లాడుతూ.. నియోజకవర్గంలో ఉమామహేశ్వర ప్రాజెక్టు, బల్మూర్ ప్రాంతంలో నిర్మాణం చేస్తే ఈ ప్రాంత రైతులకు సాగునీటి సమస్య పరిష్కారమవుతుందన్నారు. పాలకులు కళ్లు తెరిచి ఉమామహేశ్వరం ప్రాజెక్టుపై చిత్తశుద్ధితో నిర్మాణంచేసి ఈ ప్రాంత రైతాంగానికి సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. రైతాంగం ఏ ఏ ప్రయాసలు పడి అనేక ఇబ్బందులు పడి పంటలు పండిస్తే దళారులు తక్కువ ధరకుకుంటున్నటువంటి పరిస్థితి ఉందని వారు అన్నారు. స్థిరమైనటువంటి ధర మార్కెట్లో పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలకు అనుగుణంగా రైతు కొనుగోలు చేసే ఎరువుల ధరలు విపరీతంగా పెరిగాయని రైతు పండించే పంటకు గిట్టుబాటు ధర ఉండదని అన్నారు. రైతులు పల్లి పండిస్తే రూ. 6 వేలకు ధర పలుకుతే వారికి ఎలా గిట్టుబాటు అవుతుందని ప్రశ్నించారు. పదివేల రూపాయలు గిట్టుబాటు ధర కల్పించి పల్లిని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి శంకర్‌నాయక్, సభ్యులు మహేందర్, కృష్ణయ్య, ఆంజనేయులు, స్వామి బాలు పాల్గొన్నారు.

గడ్డివాములు దగ్ధం

- కాలి బూడిదైన

3 ట్రాక్టర్ల గడ్డి వాములు

నవ తెలంగాణ- వెల్దండ



మండల పరిధిలోని పోతెపల్లి గ్రామంలో బోయిన్ పల్లి నిరంజన్ గౌడ్ అనే రైతు కు చెందిన సుమారు 50 వేల విలువచేసే 3 ట్రాక్టర్ల గడ్డివాములు కరెంట్ వైర్ల నుంచి పడిన నిప్పుల మీరుగుడుల వల్ల కాలిపో యిన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. నిరంజన్ గౌడ్ తన వ్యవసాయ పొలం వద్ద ఉంచిన గడ్డి వాములకు కరెంటు వైర్ల నుండి పడిన మిరుగుల కరణగా నిప్పంటుకునీ దాదాపు రూ 50 వేల విలువ చేసే గడ్డి కాలిపోయినట్లు రైతు తెలిపాడు. ఇటీవలే గడ్డి కొనుగోలు చేసినట్లు తెలిపా డు. పశుగ్రాసంకోసం అష్టకష్టాలు పడి సమకూర్చుకున్న గడ్డి కాలి పోవ డంతో రైతు వెంకటయ్య ప్రభుత్వం పరంగా ఆదుకోవాలని కోరారు.

మైసమ్మ జాతరకు పోటెత్తిన భక్తులు



నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని నాయనోనిపల్లి గ్రామ శివారులో వెలసిన మైసమ్మ జాతరకు ఈ ఆదివారం భక్తులు అధిక సంఖ్యలో వచ్చి మొక్కులు తీర్చుకున్నారు. ప్రతి ఆదివారం జరిగే మైసమ్మ జాతరకు హైదరాబాద్, మహబూబ్నగర్, గద్వాల ,అచ్చంపేట, నాగర్ కర్నూల్ జిల్లా, కర్నూల్ జిల్లాలలోని పలు గ్రామాల నుంచి మైసమ్మ దేవతను దర్శించుకుని మొక్కులు తీర్చుకుంటారు. ఈ ఆదివారం 40000 మంది భక్తులు మైసమ్మ దేవ తను తెలుసు కుని మొక్కులు తీసుకున్నట్లు ఆలయ ఈవో సత్యచంద్రారెడ్డి తెలిపారు. అలాగే హుండీ ఆదాయం 1,20,000 వచ్చినట్లు మైసమ్మ దేవత ఆలయ ఈవో సత్య చంద్రారెడ్డి తెలిపారు.

బాల్య వివాహాలపై అవగాహన

నవతెలంగాణ - తిమ్మాజిపేట

మండల పరిధిలోని గొరిటలో ఆదివారం బాల్య వివాహాలు, సైబర్ నేరాలు తదితర అంశాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఎస్పీ ఆదేశాల ప్రకారం తిమ్మాజిపేట ఎస్ఐ సూచన ప్రకారం గ్రామంలో కమ్యూనిటీ పోలీసింగ్ పై అవగాహన కల్పించారు. బాల్యవివాహాలు మహిళల రక్షణ చట్టాల గురించి అవగాహన కల్పించారు. ఎవరైనా 18 ఏళ్లలోపు చిన్నారులకు పెళ్ళిళ్లుచేసినట్లయితే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని వారికి సహకరించిన వారందరి పై చర్యలు తీసుకోబడునని పోలీసులు హెచ్చరించారు. మహిళలు ఒంటరిగా వెళ్లేటప్పుడు జాగ్ర త్తగా ఉండాలని అపరిచిత వ్యక్తుల దగ్గర జాగ్రత్త ఉండాలని అపరిచితుల వ్యక్తుల వాహనాలు గాని బైకులు గాని లిఫ్ట్ అడిగి వెళ్లకూడదని తెలియజేశారు. ఎక్కడైనా చిన్నపిల్లలకు అనగా 18 ఏళ్లలోపు పెళ్లిలు చేసినట్లయితే అట్టి సమాచా రాన్ని పోలీసు వారికి తెలియజేయాలని ఏ రకమైన ఇబ్బందులకు గురైన వెంటనే 100 లేదా 1098 ఫోన్ చేయాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది శంకరయ్య ఏఎస్ఐ, హెడ్‌కానిస్టేబుల్ వెంకటయ్య,కానిస్టేబుల్ బాలస్వామి, చైతన్య తదితరులు పాల్గొన్నారు.



బాధిత కుటుంబానికి ఎల్‌వోసీ అందజేత

నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని వెన్నచర్ల గ్రామానికి చెందిన వంగూరి శిరీష చిన్నబా బు కుమారుడు రేశ్వంత్ అనారోగ్యంతో బాధపడుతు ఉండగా గ్రామ మాజీ సర్పంచ్ పవన్‌కుమార్ శర్మ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్ల గా ఆయన వెంటనే స్పందించి మెరుగైన చికిత్స నిమిత్తం రూ. 38వేల ఎల్ ఓసీ మంజూరు చేయించారని, అట్టి ఎల్ఓసీనీ ఆదివారం గ్రామ సింగిల్విండో డైరె క్టర్ కృష్ణశర్మ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి ఆదేశం మేరకు బాధిత కుటుం బానికి అందజేశారు. బాధిత కుటుంబ సభ్యులు వీరికి కృతజ్ఞతలు తెలిపారు.



ప్రకటనలకే పరిమితమా..?

- వందపడకల ఆస్పత్రి హామీ ఏమైంది..?
- నాలుగు సంవత్సరాలైనా అతి గతి లేదు..

నవతెలంగాణ- కల్వకుర్తి టౌన్

కల్వకుర్తి పట్టణంలో ఉన్న 50 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని వంద పడకల ఆసుపత్రిగా మార్చి పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తానని గత నాలుగు సంవత్సరాలుగా స్థానిక ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ చెబుతూ వస్తున్నారు. కాగా ఇప్పటికీ ఆచరణలో మాత్రం అమలు కాలేదు దీంతో ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ప్రకటనలకే పరిమితమయ్యారన్న విమర్శలు బాహాటంగా వినిపిస్తున్నాయి. ఆస్పత్రి సలహా సంఘం సమావేశంలో పాల్గొన్న ప్రతిసారి 100 పడకల ఆసుపత్రి అదిగో వచ్చే ఇదిగో వచ్చే అంటూ కల్లబొల్లి కబుర్లు చెప్పి చేతులు దులుపుకుంటున్నాడని ప్రతిపక్ష పార్టీల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వంద పడకల ఆసుపత్రి నిర్మాణానికి ఇప్పటివరకు ఎలాంటి అడవులు ముందుకు పడడం లేదన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో అచ్చంపేట, నాగర్ కర్నూల్, కొల్లాపూర్, జడ్చర్ల, షాద్‌నగర్ నియో జకవర్గలలో ఇప్పటికే వంద పడకల ఆసుపత్రులకు సంబంధించి భవనాల నిర్మాణం పూర్తి అయింది. ఇక్కడ మాత్రం స్థానిక ఎమ్మెల్యే ఫౌండేషన్ కూడా వేయలేకపోయారని మండిపడుతున్నారు. కల్వకుర్తిలో వంద పడకల ఆసుపత్రి నిర్మాణం చేపడితే పేద మధ్యతరగతి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందే అవకాశాల ఉన్నాయి.

ప్రభుత్వ ఆసుపత్రికి

పెరిగిన రోగుల తాకిడి

ప్రభుత్వ ఆసుపత్రికి వైద్యం కోసం వచ్చే రోగుల తాకిడి రోజురోజుకు పెరుగు పెరుగుతుంది. అవుట్ పేషెంట్స్ ప్రతిరోజు 400 మందికి పైగానే వస్తున్నారని ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. ఆస్పత్రిలో అన్ని సౌకర్యాలు కల్పించి సకాలంలో వైద్య సేవలు అందిస్తే సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని చెబుతున్నారు.



కల్వకుర్తి ప్రభుత్వ ఆస్పత్రి

వెంటనే పనులు చేపట్టాలి



కల్వకుర్తి పట్టణంలో వంద పడకల ఆసుపత్రి నిర్మాణం వెంటనే చేపట్టాలి. ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ గతనాలుగు సంవత్సరాలుగా వంద పడకల ఆస్పత్రి మంజూరైందని చెబుతున్నాడు తప్ప ఆచరణలో అమలు చేయడం లేదు. ఉందా పడకల ఆస్పత్రి నిర్మాణం చేపడితే పేదలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. ఇప్పటికైనా ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ స్పందించాలి.

కాంగ్రెస్ ప్రభుత్వ హయంలోనే అభివృద్ధి

- మాజీ మంత్రి నాగం జనార్ధన్ రెడ్డి

నవతెలంగాణ - తిమ్మాజిపేట



కాంగ్రెస్ పార్టీ అధికారంలోనికి రావాలని కాంగ్రెస్ అధికారంలోనికి వస్తే పేదలకు అభివృద్ధి సంక్షేమ ఫలాలు అందుతాయని మాజీమంత్రి కాంగ్రెస్ సీనియర్ నాయకులు నాగం జనార్ధన్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని బుద్ధ సముద్రం గ్రామంలో ఆదివారం హత్ సేహత్ జోడో యాత్రను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా నాగం జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఇందిరాగాంధీ ప్రధాన మంత్రిగా ఉన్న సమయంలోనే సోనియా గాంధీ నాయకత్వంలోని మన్మోహన్ సింగ్ ప్రభుత్వం గానీ పేద ప్రజలకు ఇందిర మైండ్లో నిర్మించి ప్రభుత్వ భూముల ను పంచిపెట్టిందన్నారు. పక్కఇండ్లు ప్రతి ఒక్కరికి రెండు ఎకరాల చొప్పున గ్రా మంలోని ప్రజలకు వందల ఎకరాలను ఇవ్వడం జరిగిందన్నారు.ఇళ్ల స్థలాలను, 270 ఇండ్లను కట్టించి పేదవారికి ఇచ్చిందని, కేవలం ఇదిరమ్మ రాజ్యంలోనే సాధ్యమైంది అన్నారు. కేసీఆర్ డబల్ బెడ్ రూమ్ ఇల్లు పేదలకు కట్టించలేదని ఆయన ఆరోపించారు.కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలు, పేద ప్రజలను నట్టేట ముంచుతున్నాయని కాబట్టి రేపు జరగబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని అత్యదిక మెజారిటీతో గెలిపించి ఇందిరమ్మ రాజ్యాన్ని మళ్లీ మనం తెచ్చుకోవాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. వంట గ్యాస్ ధర, చూస్తున్నట్టయితే 50 రూపాయలు పెంచారని, వంట గ్యాసు పప్పు చింతపండు నిత్యవసర సరుకులను ఆకాశానికి తాకే విధంగా పెంచుకుంటూ పోతే, డిజిల్ పెట్రోల్ రేట్లను సామాన్యులు వినియోగించుకోలేనంత విధంగా పెంచారని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితే వంటగ్యాస్ కేవలం, 500 రూపాయలకే, తక్షణమే రుణమాఫీ, 57 ఏళ్లు నిండిన ప్రతి వ్యక్తికి పెన్షన్ మరియు నిరుద్యోగ భృతి మొదలగున సంక్షేమ పథకాలను అమలు చేపడుతుందన్నారు. అంతకుముందు అంబేద్కర్ వివేకానంద శివాజీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు పార్టీలో చేరినట్లు మండల నాయకులు తెలిపారు.

సభను జయప్రదం చేయాలి



నవతెలంగాణ- కందనూలు

జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ఆవరణలో బాబుజగ్జీవన్ రావ్ విగ్రహావిష్కరణ 12న జరిగే సభను జయప్రదం చేయాలని విగ్రహిస్కరణ కమిటీ చైర్మన్ కొత్తపల్లి వెంకటయ్య అన్నారు. ఆదివారం ఆవిష్కరణ కరపత్రాలు కలెక్టర్ కార్యాలయం ఎదుట కరపత్రాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిఆర్ఎస్ ఢిల్లీ అధికార ప్రతినిధి మాజీ ఎంపీ మంద జగన్నాథం ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారని అన్నారు. ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నేతలు ఎస్సీ , ఎస్టీ, బీసీ మైనార్టీ ఫోరం జాతీయ అధ్యక్షుడు జట్టి ధర్మరాజు, ఎంపీటీసీల సంఘం జిల్లా అధ్యక్షుడు మంగి విజయ్, తెలకపల్లి ఎంపీపీ కొమ్ము మధు, కౌన్సిలర్ కొత్త శ్రీనివాసులు, కొత్త వెంకటస్వామి, శ్రీనివాసులు, దళిత నాయకులు బత్తుల వెంకటేష్ పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ విధానాలపై పోరాటాలు నిర్వహిస్తాం

- సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్ శ్రీనివాస్

నవతెలంగాణ - తెలకపల్లి



కేంద్ర ప్రభుత్వం అవ లంబిస్తున్న ప్రజా కార్మిక కర్షక వ్యతిరేక విధానాలపై ప్రజా పోరాటాన్ని నిర్వహిస్తామని నాగర్ కర్నూలు జిల్లా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ శ్రీనివాస్ అన్నారు. ఆదివారం సిపిఎం తెలకపల్లి మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని వారు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలను ఎండగడుతూ ఈ నెల 23 నుంచి రాష్ట్రవ్యాప్తంగా బస్సు జాతాలు నిర్వహిస్తున్నామని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వం రెండో అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలపై భారాల మోపుతూ పెట్రోల్ డీజిలు వంటగ్యాస్ ధరలను నిరంతరం పెంచుతున్నదని అన్నారు. ఈ విధానాలపై సిపిఎం పార్టీ నిరంతర పోరాటం నిర్వహిస్తున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు భాస్కర్, విజయ్ గౌడ్, జగదీష్, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన తిరుమల ఉత్సవాలు



నవతెలంగాణ - బల్మూరు

మండల కేంద్రంలో శుక్రవారం ప్రారంభమైన తిరుమల బ్రహ్మోత్సవాలు ఆదివారంతో ఘనంగా ముగిశాయి. తిరుమల బ్రహ్మోత్సవాల సందర్భంగా శుక్రవారం స్థానిక తిరుమల చెన్నకేశవ గుడిలో ప్రారంభమైన ఉత్సవాలు శనివారం లింగాల మండలానికి ఊరేగింపుగా వెళ్లి లింగాల మండలంలోని గుట్టపై ఆదివారం ఘనంగా బ్రహ్మోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అధిక సంఖ్యలో వివిధ గ్రామాల నుండి భక్తులు పాల్గొన్నారు. కార్యక్రమంలో నిర్వాహకులు దాసరి సత్యనారాయణ తమటం రఘునందన్, మండల సత్యనారాయణ, గంధం శ్రీశైలం, వెంకటనారాయణ, భాస్కర్, మనోజ్, శ్రీనివాసులు, కృష్ణయ్య, తిరుమలయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ సంక్షేమాలను ప్రజలకు చేరువ చేద్దాం

- సర్పంచ్ సుగుణ బాబుగౌడ్

నవతెలంగాణ-తెలకపల్లి



తెలంగాణ ప్రభుత్వం పేద ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువచేసి ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి చేస్తున్న నియోజకవర్గ అభివృద్ధిని తెలియజేయాలని సర్పంచ్ సుగుణ బాబు గౌడ్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని గట్టునెల్లికుదురులో సోషల్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా పాల్గొని వారు మాట్లాడుతూ మర్రి జనార్దన్ రెడ్డి సహకారంతో గ్రామాలకు సంక్షేమ పథకాలు అందుతూ గ్రామాల్లో మౌలిక వసతుల కొరత తీరుతున్నదని అన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుగుణబాబు గౌడ్‌తో పాటు రైతుబంధు మండల అధ్యక్షులు క్లస్టర్ ఇంచార్జ్ జి మాధవరెడ్డి సోషల్ మీడియా ఇంచార్జ్ పర్వతాలు, లక్ష్మరం బాలు, బి సత్యనారాయణ, ఉపసర్పంచ్ తిరుపతయ్య, టీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు చంద్రారెడ్డి, సురేష్, చందు, నాయకులు కాశన్న శ్రీను, నాయకులు పాల్గొన్నారు.

14న చలో హైదరాబాద్



నవతెలంగాణ -కల్వకుర్తి టౌన్

భారత రాజ్యాంగం పరిరక్షణకు కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో 14న చలో హైదరాబాద్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి పులిజాల పరుశురాములు అన్నారు. ఆదివారం పట్టణంలోని టీఎస్ యుటిఎఫ్ భవన్లో జరిగిన జిల్లా ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. రాజ్యాంగ రిజర్వేషన్లు, ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ కోసం ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. చలో హైదరాబాద్ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు ప్రజా స్వామ్యవాదులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈనెల 14న ఇంద్ర పార్క్ వద్ద జరిగే భారీ బహిరంగ సభలో పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న, రాష్ట్ర కమిటీ సభ్యులు హనుమంతు, జగన్, అశోక్, సత్యనా రాయణ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నవ తెలంగాణ- వెల్దండ

వెల్దండ గ్రామానికి చెందిన అనారోగ్యంతో రంగరాతి వెంకటయ్య ఇటీవల మృతి చెందారు. వెంకయ్య కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు, సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ పరామర్శించి వారి కుటుం బానికి రూ. 5వేల ఆర్థిక సహాయం అందించారు. వెంకటయ్య కుటుంబా నికి అన్నివిధాల అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సీని యర్ నాయకులు జోగయ్య,టౌన్ ప్రెసిడెంట్ శ్రీను, పుల్లయ్య, రమేష్, వెం కటయ్య, శ్రీశైలం, శ్రీనివాస్, సాయి బాబాగౌడ్, శ్రీను, సందీప్‌రెడ్డి, కిషన్, భాస్కర్ పాల్గొన్నారు.



ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నవతెలంగాణ- తెలకపల్లి

మండల పరిధిలోని గౌరెడ్డిపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2000-21 సంవత్సరానికి సంబంధించిన పదోతరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం నిర్వహించారు. బాల్యమిత్రులంతా వారి తీపి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఆనాటి ఉపాధ్యాయులను గుర్తు చేసుకుని, ఆయా సబ్జెక్టులో వారి బోధన పద్ధతులు నేడు నిత్యజీవితంలో ఎదురవుతున్న ఘటనలను గుర్తుచేసుకొని, గురు భక్తిని చాటుకున్నారు. ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. తాము చదువుకున్న తరగతి గదులను పరిశీలించి వారు పాఠశాలలో నాటిన మొక్కలు నేడు పచ్చదనంతో విద్యార్థులకు నీడనిస్తున్నందుకు సంతోషించారు. ప్రస్తుతం ఏ ఏ రంగాల్లో స్థిరపడ్డారో కుటుంబ నేపథ్యాన్ని ఒకరికొకరు పంచుకున్నారు. స్నేహితుల కష్టసుఖాల్లో పాలుపంచుకునేలా సంయుక్తంగా ఉంటూ స్నేహితులకు అనుకోని సంఘటనలు పారదోలేలా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మల్లేష్ ,కొండల్ , పాషా, ప్రభాకర్ ,మంజుల, ఆబేదాబేగం, శిల్ప కళావతి, ఉష అన్న, ఆంజనేయులు, చంద్రకళ, విజయలక్ష్మి శ్రీలక్ష్మి పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ- బిజినేపల్లి

బీజేపీ, కాంగ్రెస్ పార్టీలను వీడి బీఆర్ఎస్ పార్టీలో చేరిన 30మంది యువకులను ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించఇచారు.హైదరబాద్ లోని ఎమ్మెల్యే గారి నివాసంలో బిజినపల్లి మండలంలోని పాలెం గ్రామానికి చెందిన కాంగ్రెస్, బిజెపి, పార్టీల నుంచి 30మంది పార్టీ యువకులు బిజేపి కాంగ్రెస్ పార్టీలను వీడి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో బిజినపల్లి ఎంపీపీ శ్రీనివాస్ గౌడ్ , పార్టీ నాయకులు యాదవ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, గంధం వెంకటేశ్, రవీందర్ రెడ్డి, రామకృష్ణ, శివ పలువురు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తికి పరామర్శ..

నవ తెలంగాణ- వెల్దండ

మండల పరిధిలోని భైరా పూర్ గ్రామానికి చెందిన మాల చిన్న వెంకటయ్య గత ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడాడు. వెల్దండ యె న్నం హాస్పిటల్‌లో చికిస్స పొందుతున్న వెంకయ్యను భైరా పూర్ గ్రామానికి చెందిన బీఆర్ ఎస్ నాయకులు తిరుగుడు రాజు యాదవ్ ఆదివారం పరామ ర్శించి ఆసుపత్రి ఖర్చులకు రూ. 5 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఆసు పత్రి వైద్యులతో మాట్లాడి వెంకటయ్య ఆరోగ్య పరిస్థితిపై అరా తీశారు.

వ్యాపార రుణాలు ఇవ్వాలని వినతి



నవ తెలంగాణ- నర్వ

ప్రాథమిక సహకార పరపతి సంఘము నర్వ ఆధ్వర్యంలో అందిస్తున్న పంట రుణాలు,గృహ రుణాలు, విద్య రుణాలతోపాటు యువత ఉపాధిపొంది ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు వ్యాపార రుణాలను సొసైటీ ద్వారా అందిం చాలని ఆదివారం పీఏసీఎస్ చైర్మన్ బంగ్లా లక్ష్మీ కాంత్ రెడ్డి, నర్వ పీఏసీఎస్ డైరెక్టర్ బంగ్ల స్వాతిలక్ష్మీకాంత్ రెడ్డిలకు హైదరాబాద్‌లో కలిసిన వినతిపత్రం అందించి నట్లు మండల యువకులు తెలిపారు. దీనికి స్పందించిన ఛైర్మెన్ యువత అభివృద్ధికి వ్యాపార రుణాలను అందించేందుకు డిసిసిబి ఛైర్మెన్‌తో పాటు ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లి యువతకు వ్యాపార రుణాలను అందించేందుకు నావంతు కృషిచేస్తానని ఇవ్వడం జరిగిందన్నా రు. వినతి పత్రం అందించిన వారిలో బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు జక్కన్న పల్లి గ్రామ రాములు గౌడ్, లంకాల గ్రామ జనార్దన్, నర్వ గ్రామ అజిత్ సింహ రెడ్డి, జనార్దన్ తదితరులు ఉన్నారు.

పేదలకు అండగా సీఎం సహాయనిధి

నవతెలంగాణ- ధరూర్

జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండల పరిధిలోని వివిధ గ్రామా లలు సంబంధించిన లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మో హన్ రెడ్డి రేవతి రూ. 53వేలు , మల్లారెడ్డి రూ. 48వేలు, నర్సమ్మ పెద్దకుర్వ రూ. 44వేలు, లక్ష్మి రూ. 39వేలు, తిమ్మప్ప 32వేలు, నరసింహులుకు రూ.32వేలు అంజనమ్మ రూ. 23 రూపాలయను మంజూరైన చెక్కులను అందజేశారు. కరోనా కష్ట సమయంలో కూడా పేద ప్రజలకు అండగా నిలిచిన ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం సీఎం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నజూమున్నీసా బేగం, గట్టు ఎంపీపీ విజయ్, వైస్ ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి, మండల సర్పంచులు సంఘం అధ్యక్షుడు రఘువర్ధన్ రెడ్డి, గద్వాల టౌన్ పార్టీ అధ్యక్షుడు గోవిందు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, ప్రభాకర్ గౌడ్, నాగన్న, ఆలీ వెంకటేష్, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామ మత్స్య సహకార సంఘం అధ్యక్షుడిగా తెలుగు కృష్ణ ఎన్నిక

నవతెలంగాణ- ధరూర్

కేటి దొడ్డి మండలం చింతలకుంట గ్రామ పరిధి గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఆదివారం ప్రాథమిక మత్స్య పారిశ్రామిక సహకార సంఘం కమిటీ నూతన అధ్యక్షునిగా తెలుగు కృష్ణ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మత్స్య శాఖ సీనియర్ ఇన్‌స్పెక్టర్ ఎం రాజేంద్రప్రసాద్ ఎన్నికల అధికారిగా వ్యవహరించారు.ఉపాధ్యక్షులుగా తెలుగు చిన్న మల్లేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం డైరెక్టర్ సభ్యులు గా లక్ష్మయ్య, పెద్ద నరసింహులు, పెద్ద జంబయ్య, కృష్ణయ్య,చిన్న జంబయ్య,పెద్ద మల్లేష్, మునెప్ప, తిమ్మప్ప లను ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులు తెలుగు కృష్ణ మాట్లాడుతూ.. మత్స్యకారుల జీవనోపాధిని మెరుగుపర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలను అందరికి వర్తించేలా కృషి చేస్తానన్నారు.

జిల్లాలో రూ. 50 కోట్ల మొండి బకాయిలు

- ప్రత్యేక తనిఖీల్లో పట్టుబడితే జరిమానా
- జిల్లా రవాణా శాఖ అధికారి ఎర్రి స్వామి



నవ తెలంగాణ -కందనూలు

వాహనాల పన్ను బకాయి ఉంటే వందశాతం అపరాధ రుసుం వసూలు చేస్తామని డీటీవో ఎర్రి స్వామి అన్నారు. వినియోగదారులు స్పందించకపోతే క్రమంగా భారాలు తప్పవని ఆయన హెచ్చరించారు. జిల్లా వ్యాప్తంగా 20మండలాల్లో 1,20,548 వాహనాలు ఉన్నాయన్నారు. అందులో ద్విచక్ర వాహనాలు 75,018, కార్లు 7857, గూడ్స్ వాహనాలు 5696, ఆటో రిక్షాలు 4733, గూడ్స్ ఆటో రిక్షాలు 1149, వ్యవసాయ రంగానికి ఉపయోగించే టాక్టర్లు 7155, కమర్షియల్ పరంగా ఉపయోగించే ట్రాక్టర్లు 5447, స్కూల్ బస్సులు 306, వివిధ రకాల వాహనాలు జిల్లా వ్యాప్తంగా ఉన్నాయన్నారు. జిల్లా వ్యాప్తంగా 20మండలాల వారీగా 5949 వాహనాల యజమానులు తమ రవాణా వాహనాలకు సంబధించిన పన్నులు చెల్లించకుండా రోడ్లపై తిప్పుతూ ప్రభుత్వ ఖజానాకు రూ. 50 కోట్లు చెల్లించకుండా గండికొడుతున్నారని పేర్కొన్నారు. ఇప్పటికి పనులు చెల్లించకుండా వాహనాలు రోడ్డు రవాణా నిబంధనలను ఉల్లంఘించి యథేచ్చగా రోడ్లపై సంచరిస్తున్నాయన్నారు. గత కొన్ని మాసాలుగా స్పెషల్ డ్రైవ్ లో 100 వాహనాలను సీజ్ చేసి రూ.30 లక్షలను వాహనదారుల నుంచి ప్రభుత్వ ఖజానాకు చెల్లించడం జరిగిందని రవాణా శాఖ అధికారి చెప్పారు. 5949 వాహనా దారులు రూ.50 కోట్ల మొండి బకాయిలపై జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి సారించనున్నారు. వాహనాల వారీగా టాక్స్ పెండింగ్ జాబితాను జిల్లా అధికారులు రూపొందించారు.స్పెషల్ డ్రైవ్ లో పట్టుబడితే జరిమానాలు విధించేలా అధికారులు ప్రణాళికను రూపొందించారు.వాహనదారులు తమకు తాము టాక్స్ నేనుగా కట్టితే వారికి డబ్బులు ఆదా అవుతాయని తనిఖీల్లో పట్టుబడితే 200శాతం అధికంగా టాక్స్ చెల్లించాల్సి ఉంటుందని వాహనదారులను అధికారులు హెచ్చరిస్తున్నారు. రాష్ట్రస్థాయి ఉన్నత అధికారుల ఆదేశాల ఆదేశాల మేరకు ప్రత్యేక తనిఖీలు నిర్వహించేందుకు అధికారుల సిద్ధమవుతున్నారు.

మండలాల వారీగా పన్ను చెల్లించని వాహనాల వివరాలు..

నాగర్ కర్నూల్ లో 658 వాహనాలు, కల్వకుర్తిలో 553 వాహనాలు, అచ్చంపేటలో 463 వాహనాలు, అమ్రాబాద్ లో 200 వాహనాలు, బల్మూర్ లో 211 వాహనాలు, బిజినపల్లిలో 491 వాహనాలు, చారకొండలో 260 వాహనాలు, కోడేరులో 253 వాహనాలు, కొల్లాపూర్ లో 303 వాహనాలు, లింగాలలో 186 వాహనాలు, పదరాలో 49 వాహనాలు, పెద్దకొత్తపల్లి లో 371 వాహనాలు, పెంట్లవెల్లిలో 92 వాహనాలు, తాడూరులో 312 వాహనాలు, తెలకపల్లి లో 269 వాహనాలు, తిమ్మాజిపేటలో 332 వాహనాలు, ఉప్పునుంతలలో 241 వాహనాలు, ఊరుకొండలో 141 వాహనాలు, వంగూరులో 300 వాహనాలు, వెల్దండలో 260 వాహనాలు మరియు ఇతర ప్రాంతాల నుండి జిల్లాలో ఉంటున్న 4 వాహనాలతో పాటు మొత్తం 5949 వాహనా దారులు 50 కోట్ల రూపాయలను ప్రభుత్వ ఖజానాకు జిల్లా రోడ్లపై సంచరిస్తున్నాయి.

ప్రత్యేక తనిఖీలకు సిద్ధం

జిల్లాలో 5949 వాహనా యజమానులు ప్రభుత్వానికి పన్ను బకాయి ఉన్నారు. పన్నుల రూపంలో ప్రభుత్వానికి 50 కోట్ల రూపాయలు బకాయిలు వసూలు కావాల్సి ఉంది. ఈ వాహనాలపై చర్యలకు రవాణా శాఖ ఉపక్రమించింది. పన్ను బకాయి ఉన్న వాహనలపై పోలీస్ శాఖ సహాయం తీసుకుని మోటార్ వాహన ఇన్స్పెక్టర్‌ల ద్వారా తనిఖీలు (స్పెషల్ డ్రైవ్) నిర్వహిస్తాం. గత కొన్ని నెలల్లో 100 వాహనాలపై కేసుల నమోదు చేసి రూపాయలను వసూలు చేసాం.ప్రత్యేక తనిఖీల్లో పట్టుబడితే వాహనాల యజమానులపై కేసులతో పాటు 200% జరిమానా విధించి పన్ను వసూలు చేస్తాం.

– జిల్లా రవాణా శాఖ అధికారి, ఎర్రిస్వామి

సీఎం సహాయనిధి చెక్కులందజేత

ధరూర్ : గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ధరూర్ మండల పరిధిలోని వివిధ గ్రామాలలు సంబంధించిన లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ నజూమున్నీసా బేగం, గట్టు ఎంపీపీ విజయ్, వైస్ ఎంపిపి సుదర్శన్ రెడ్డి, ధరూర్ మండల సర్పంచులు సంఘం అధ్యక్షుడు రఘువర్ధన్ రెడ్డి, గద్వాల టౌన్ పార్టీ అధ్యక్షుడు గోవిందు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, ప్రభాకర్ గౌడ్, నాగన్న, ఆలీ వెంకటేష్, ఈశ్వర్ , షాకీర్ నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



అప్రమత్తతతోనే అగ్ని ప్రమాదాల నివారణ





ప్రమాదాల నివారణకు చర్యలు



ప్రమాదాల నివా రణకు అగ్నిమాపక శాఖ ప్రత్యేక చర్యలు చేపడు తోంది. అగ్ని ప్రమాదాలు సంభ వించిన వెంటనే 101కు టోల్ ఫ్రీ నెంబర్‌కు డయల్ చేసి వివరాలు తెలిపితే వెంటనే అగ్ని మాపక శకటం వచ్చి మంటలనార్పి ఆస్థి, ప్రాణనష్టాలు పెరు గకుండా నివారించవచ్చును. దీనిపై ప్రజలలో ఇంకా విస్తృతమై అవగాహన కలిగించాల్సి వుంది. వేసవిలో ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విరివిగా అవగాహన కార్యక్రమాలను చేపడుతున్నాం.

– రాజేందర్,
ఫైర్ ఆఫీసర్, అచ్చంపేట

- రానున్నది వేసవి కాలం.. జాగ్రత్తలే ముఖ్యం
- లేదంటే బుగ్గిపాలు కావాల్సిందే
- చిన్న చిన్న జాగ్రత్తలతో బతుకు భద్రం

నవ తెలంగాణ - అచ్చంపేట రూరల్

రానున్నది అగ్నికి ఆజ్యం పోసే వేసవి కాలం భానుడి ప్రకోపానికి నిత్యం ఎక్కడో ఒకచోట అగ్ని ప్రమాదం సంభవించి ఆస్తి, ప్రాణ నష్టం వాటిల్లిందని వింటూనే ఉంటాం. అకస్మాత్తుగా సంభవించే అగ్ని ప్రమాదాలతో మనం ఒక్కోసారి ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో ఉండిపోతాం. కళ్లెదుటే అన్నీ అగ్నికి ఆహూతవుతుంటే అప్పటి వరకు సాఫీగా సాగిన జీవితాలు క్షణాలలో కట్టుబట్టలతో రోడ్డున పడతాయి. ప్రజల జీవితాలను చిన్నాభిన్నం చేసే అగ్ని ప్రమాదాల వల్ల దిగువ, మధ్య తరగతి ప్రజలు నిలువ నీడ లేక అల్లాడిపోతారు. తిరిగి అన్నీ సమకూర్చుకోవడానికి కొన్ని సంవత్సరాల కాలం పడుతుంది. అగ్ని ప్రమాదం సంభవించి మన సిరి సంపదలు, ప్రాణాలు దహించుకుపోతూ బుగ్గిపాలౌతుంటే నిస్సహాయతతో ఆర్తనాధాలు చేస్తూ దిక్కులు చూడటం తప్ప ఏమీ చేయలేని మనం అదే అప్రమత్తతో మెలిగి, కొన్ని జాగ్రత్తలు పాటించినట్లయితే అగ్గికి బుగ్గి కాకుండా మన ప్రాణాలను, ఆస్తులను కాపాడుకోగలవా రమౌతాం. కొన్ని ముందస్తు జాగ్రత్త చర్యలు చేపడితే ప్రమాదాలు మన దరికి రాకుండా ఉంటాయి.

నాసిరకం విద్యుత్ తీగలు

పట్టణాల్లో జరిగే 30శాతం ప్రమాదాలు నాసిరకం విద్యుత్ తీగలు వాడటం వల్లే షార్ట్ సర్క్యూట్ సంభవించి అగ్ని ప్రమాదాలు సంభవిస్తూ క్షణాల్లో మన సంపదంతా బుగ్గిపాలవుతుంది. తక్కువ ధరలతో కొనుగోలు చేసే మన్నిక లేని నాసిరకం తీగలు కొన్ని రోజులకే పాడైపోయి ఓవర్ లోడ్ విద్యుత్ సంభవించినప్పుడు తీగలలో షార్ట్ సర్క్యూట్ ఏర్పడి అగ్ని ప్రమాదాలు సంభవిస్తుంటాయి. మరికొందరు తీగలు తెగినప్పుడు మధ్యలో అతుకులు వేస్తూ వాటిని అలాగే వాడుతుండటంతో కూడా విద్యుత్ ఓవర్‌లోడ్ ఏర్పడినప్పుడు అగ్ని ప్రమాదా నికి దారి తీస్తుంది. వేసవి ట్రిప్పులంటూ ఆహ్లాదకర సుధూర ప్రాంతాలకు వెళ్లే చాలమంది అటవీ ప్రాంతాలలో తమ ప్రయాణాల మధ్యలో సేదదీరుతూ చెట్ల మధ్యన అక్కడ దొరికే పుల్లలతో, కట్టెలతో వంట చేసుకున్న తరువాత వాటిని పూర్తిగా ఆర్పి వేయక నిర్లక్ష్యంగా వదిలి వేయడం వల్ల కూడా అగ్ని ప్రమాదాలు సంభవిస్తుంటాయి.

ముఖ్యమైన జాగ్రత్తలు

-మంటలనార్పే అగ్నిమాపక సాధనాలు వీలైనంత వరకు మన ఇంటిలోని గది తలుపుకు సమీపంలోనే అమర్చుకోవడం వల్ల అగ్ని ప్రమాదం జరిగినప్పుడు వాటిని తక్షణమే ఉపయోగించడానికి సులువవుతుంది.

-ఊరికి వెళ్లినప్పుడు ఇంట్లోని అన్ని స్విచ్చులను వీలైతే మొత్తం విద్యుత్ సరఫరా చేసే మెయిన్ స్విచ్‌ను నిలిపివేయడం మంచిది.

వేసవి కాలంలో త్వరగా వేడెక్కే వాటర్ హీటర్, ఇండక్షన్ కుక్కర్లు, ఇస్త్రీ పెట్టె, ఫ్యాన్ల లాంటి విద్యుత్ ఉపకరణాలను నిరంతరంగా నడవకుండా చూస్తుండాలి.

- అగ్ని ప్రమాదాలు జరిగిప్పుడు మొదటగా ఇంట్లోని గ్యాస్ సిలిండర్‌ను బయటకు తీసుకురావాలి. లేకపోతే అది పేలిపోయి ప్రమాద తీవ్రతను భారీగా పెరుగుతుంది.

- మంటలను త్వరగా ఆకర్షించే కాగితం, కలప, బట్టలు, రబ్బరు, ప్లాస్టిక్, వస్తువులను అగ్గి రాజుకేనే వాటికి దూరంగా ఉంచాలి.

- వంటింట్లో గాలి, వెలుతురు వచ్చేలా చూసుకోవాలి.

-నాణ్యమైన ట్యూబ్‌లనే వాడాలి, గ్యాస్ సిలిండర్ ట్యూబ్‌లో లికేజీలను ప్రతినిత్యం పరిశీలించాలి. ఏమాత్రం అనుమానం వచ్చినా వెంటనే మార్చాలి.

-ఐఎస్ఐ మార్కు కలిగిన ఎలక్ట్రికల్ సామగ్రిని వాడాలి.

- షార్ట్‌సర్క్యూట్ జరిగితే అగ్నిప్రమాదం సంభవించకుండా మినియేచర్ సర్క్యూట్ బ్రేకర్స్ అమర్చుకోవాలి.

- సెల్లార్లలో ఆటోమేటిక్ స్ప్రింక్లర్లను ఉపయోగించాలి.

- చమురు పదార్థాల్కైన పెట్రోల్, డీజిల్, ఆయిల్, గ్రీజ్ తదితరాలు అంటుకున్నప్పుడు వాటిపై నీళ్ళు చల్లకుండా అల్యూమినియం, సల్ఫేట్, సోడియం బై కార్బోనేట్ మిశ్రమంల నురుగ గల పరికరాన్ని ఉపయోగించినట్లయితే వెంటనే మండలను ఆర్పుతుంది. నీరు బరువును కలిగి వుండటం వల్ల అది మంటల క్రిందికి వెల్లుతుంది తప్ప మంటలను ఆర్పివేయదు.

- సోడాయాసిడ్, సీడ్ కార్బన్ డయాక్సైడ్ మిశ్రమాన్ని విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తప్ప ఏ ప్రమాదాల నివారణకైనా వాడొచ్చు. ఇందుకు సంబంధించిన రసాయన మిశ్రమాల నింపిన పరికరాలు మార్కెట్‌లో అందుబాటులో ఉంటాయి.

-షార్ట్ సర్క్యూట్ వల్ల సంభవించే అగ్ని ప్రమాదాలలో గ్యాస్‌లాగా ఉండే కార్బన్ డయాక్సైడ్‌ను మాత్రమే ఉపయోగించాలి తప్ప నీళ్లను ఉపయోగించినట్లయితే విద్యుత్తు షాక్ సంభవించి ప్రమాద తీవ్రతను పెంచుతుంది.

- పాఠశాలలు, ఆస్పత్రుల్లో అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు తప్పించుకునేందుకు సరైన ప్రణాళిక రచించి అది అందరికీ తెలిసే విధంగా తగిన ప్రదేశాల్లో ఏర్పాటు చేయాలి. బయటకు వెళ్లే మార్గాల్లో (మెట్లు, తలుపుల వద్ద) ఎటువంటి ఆటంకాలు లేకుండా చూడాలి.

- అగ్ని ప్రమాదం అరికట్టడానికి సరిపడా నీరు, ఫిక్సిడ్ ఫైర్ ఫైటింగ్ పరికరాలు అందుబాటులో ఉంచాలి.

- ఫైర్ ఎవాక్యుయేషన్ డ్రిల్లును ప్రతి మూడు నెలలకోసారి తప్పకుండా నిర్వహించాలి.

ఏప్రిల్ 5న చలో ఢిల్లీ

- రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. సాగర్

నవతెలంగాణ - నారాయణపేట టౌన్



జిల్లా కేంద్రంలో ఆదివారం సిఐటియు కార్యాలయంలో రైతు సంఘం, సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన సదస్సుకు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ. సాగర్ ముఖ్య వక్తగా హాజరై ప్రసంగిస్తూ కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఏప్రిల్ 5వ తేదీన ఢిల్లీలో జరిగే మద్దూర్ కిసాన్ సంఘర్ష ర్యాలీని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్పొరేట్ మతోన్మాద అనుకూల విధానాలతో కేంద్ర ప్రభుత్వం కార్మిక కర్షక ప్రజానీకా హక్కులను కాలరాస్తుందని, కడగండ్లకు గురి చేస్తుందని విమర్శించారు. స్వాతంత్రానికి పూర్వం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలు కేంద్ర ప్రభుత్వం అన్నింటిని సవరించి నాలుగు లేబర్ కోడ్‌లు తెచ్చారని అవి కార్మికులను ఉద్యోగులను కట్టు బానిసత్వంలోకి నెట్టే అవకాశం ఉందని అన్నారు. కాబట్టి కార్మికులకు ఉద్యోగులకు నష్టం కలిగించే కార్మిక కోడులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రైతు పండించి అన్ని పంటలకు కనీస మద్దతు ధర కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్వామినాథన్ సిఫారసులు అమలు చేయాలని కోరారు. సిఐటియు జిల్లా నాయకులు జి. వెంకట్రామారెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి రెండు లక్షల రూపాయలు బడ్జెట్ కేటాయించాలని అన్నారు. కూలీలకు సంవత్సరంలో 200 రోజులు పని దినములు కల్పించాలని రోజుకు 600 రూపాయలు కూలి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇతరత్రా డిమాండ్ల కోసం ఢిల్లీ లో జరుగు కార్యక్రమంలో కార్మిక కర్షక ప్రజానీకం అత్యధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సదస్సుకు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్ సిఐటియు జిల్లా కన్వీనర్ బలరాం తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు దస్తప్ప అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు జోషి కాశప్ప బాలప్ప బొమ్మను పాడు బలరాం నరహరి బాలకృష్ణ భీమేష్ శివకుమార్ పెంటప్ప హనుమంతు వెంకటయ్య బాలరాజు పాల్గొన్నారు.

హెల్త్ చెకప్ క్యాంప్

నవతెలంగాణ -ధన్వాడ



ధన్వాడ బస్టాండ్ దగ్గం ఆదివారం పాలమూరు సోలార్ లిమిటెడ్ కంపెనీ ఆధ్వర్యంలో ఆయా గ్రామల ప్రజలకు హెల్త్ పరీక్షలు చేశారు. ఈ యొక్క క్యాంపులో డాక్టర్ నాగేష్, బృందం సోలార్ మేనేజర్ నిరంజన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలి

- డీఎస్పీ కే సత్యనారాయణ

నవతెలంగాణ- నారాయణపేటటౌన్



ఎస్పీ ఆదేశాల మేరకు నారాయణపేట జిల్లాలోని నేషనల్ హైవే 167 పై మరికల్ నుండి కృష్ణ బాడర్ వరకు పెట్రోలింగ్ నిర్వహించే మొబైల్ పెట్రోలింగ్ వాహనాలను డీఎస్పీ కే సత్యనారాయణ ఆదివారం మక్తల్ మండలంలోని జక్లేర్ రోడ్డు వద్ద ఆకస్మికంగా తనిఖీ నిర్వహించి హైవేపై ఎలాంటి రోడ్డు ప్రమాదాలు జరగకుండా నిరంతరం పెట్రోలింగ్ నిర్వహిస్తూ అప్రమత్తంగా ఉండాలని పోలీసు అధికారులకు సూచించారు. జిల్లా పరిధిలో నేషనల్ హైవే 167 పై (56 కిలోమీటర్ల వరకు) మరికల్ పోలీస్ లిమిట్స్ లోని లాల్కోట చౌరస్తా నుండి కృష్ణ బోర్డర్ వరకు రెండు పెట్రోలింగ్ వాహనాలు నిరంతరం పెట్రోలింగ్ నిర్వహిస్తూ ఉండాలి. రోడ్డు ప్రమాదాల నివారణకు ముఖ్యంగా రాత్రి సమయంలో రహదారిపై ఎలాంటి వాహనాలు నిలపకుండా చూడాలని తెలిపారు. వాహనాలకు అనుకోకుండా ఎలాంటి సమస్యలు తలెత్తిన వెంటనే మెకానిక్ సహాయంతో క్లియర్ చేయాలని రహదారికి ఎలాంటి అడ్డంకులు లేకుండా చూడాలని, అనుకోకుండా రహదారిపై రోడ్డు ప్రమాదం జరిగినచో వెంటనే స్పందించి క్షతగాత్రులకు తక్షణ సహాయం చేసి హాస్పిటల్‌కి పంపించాలని మరియు ఆక్సిడెంట్ జరిగిన ప్రాంతంలో కోన్స్, బరికెడ్స్ ఏర్పాటు చేసి వేరే వాహనాలకు గుర్తించేటట్లుగా, ఇబ్బందులు లేకుండా చూడాలని తెలిపారు. రహదారులపై దొంగతనాలు, దోపిడీలు జరగకుండా నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. రహదారుల మలుపుల దగ్గర కంపచెట్లు పెరిగిన సంబంధిత అధికారులకు తెలిపి వెంటనే వాటిని తొలగించే విధంగా చూడాలని అలాగే రహదారి మలుపుల దగ్గర సైన్ బోర్డ్స్ ఏర్పాటు చేయాలని, రహదారిపై విద్యార్థులకు ప్రజలకు ఎలాంటి ఇబ్బం దులు లేకుండా విజిబుల్ గా ఉండి విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉంటూ ప్రజ లకు సేవచేయాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణలో బాగంగా వేగ ని యంత్రణ కొరకు రహదారిపై విసబుల్ గా ఉండి సైరస్ వేస్తూ పెట్రోలింగ్ నిర్వహించాలని తెలిపారు.

ఇథనాల్ కంపెనీని రద్దు చేసే వరకు పోరాడుతాం



నవ తెలంగాణ- మరికల్

మండలంలోని చిత్తనూరు ఇథనల కంపెనీ ఎదుట వంట వార్పు ఆదివారం చిత్తనూరు వ్యతిరేక పోరాట కమిటీ అధ్యయన వేదిక కమిటీ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలు ప్రజా సంఘాలు పాల్గొన్నాయి. ఈ కార్యక్రమంలో టిఎస్పిఎస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు డి చంద్రశేఖర్ మాట్లాడుతూ ఆర్డిఓ చర్చలు కొనసాగిస్తామని చెప్పి చర్చలు ఆపివేశారు. అధికారులు, పోలీసులు, మొత్తం కంపెనీ యాజమాన్యం వైపు ఉంటే సమస్యలు ఎవరికి చెప్పుకోవాలని ఆవేదన వ్యక్తం చేశారు. ఇథనాల్ కంపెనీని రద్దు చేసే వరకు పోరాడుతాం అన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యయన వేదిక జిల్లా కన్వీనర్ ఎం వెంకట్రాములు, జిల్లా కో-కన్వీనర్ ఎం సుదర్శన్, ఎంఆర్పిఎస్ జిల్లా కన్వీనర్ నాగేష్, కుల నిర్మూలన పోరాట సమితి సభ్యులు, మరికల్ భూ సంరక్షణ కమిటీ అధ్యక్షులు రాజ మల్లేష్ యు రామచంద్రయ్య, తెలంగాణ ప్రజల పార్టీ అధ్యక్షులు మురళి, వంశీకృష్ణ, సూర్యనారాయణ, బండారు శ్రీనివాస్ యాదగిరి, చక్రవర్తి లక్ష్మయ్య, మహిళా సంఘాలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

జిల్లా స్థాయి కరాటే పోటీలు



నవతెలంగాణ- మక్తల్

డ్రిగన్ చోటు ఖాన్ కరాటే డు ఇండియా వారి అధ్వ ర్యంలో ఆదివారం స్థానిక వెంకటేశ్వర ఫంక్షన్ హాల్‌లో జిల్లాస్థాయి కరాటే గ్రీటింగ్ టెస్ట్ (బెల్ట్ టెస్ట్) నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బీ. కొండయ్య హాజరై మాట్లాడారు.. కరాటే నేర్చుకోవడంతో ధైర్యంతో పాటు జ్ఞాపక శక్తి , శారీరక దారుఢ్యం పెరుగుతుందన్నారు. ఈ కరాటేతో సమాజంలో మంచి పేరు ప్రఖ్యాతలు వస్తాయని అన్నారు. ఈ కరాటే కార్యక్రమంలో నారాయణపేట జిల్లా నలుమూలల నుంచి రకరకాల కలర్ బెల్ట్స్ ఎల్లో కలర్ 350 మంది, గ్రీన్ బెల్ట్స్ 100 మంది, ఆరెంజ్ బెల్ట్ 100 మంది, బ్లూ బెల్ట్ 50 మంది, మెరూన్ బెల్ట్ 50 మంది, బ్రౌన్ బెల్ట్స్ 50 మంది, బ్లాక్ బెల్ట్ ముగ్గురు మొత్తం 703 మంది కరాటే విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమములో మాజీ ఎంపీటీసీ కోళ్ల వెంకటేష్, చిట్యాల సర్పంచ్ లక్ష్మణ్, మైనారిటీ జిల్లా ప్రెసిడెంట్ రహీం పటేల్, మాజీ సర్పంచ్ జయానంద్ రెడ్డి, సీనియర్ కరాటే మాస్టర్లు షేక్ అబ్దుల్ సలాం , అంబరీష్, అంజన్ ప్రసాద్,విజయ్ కృష్ణ, సలీం, మౌనిక, వెంకటేష్, శేఖర్, చాంద్ పాషా మొదలుకున్న కరాటే మాస్టర్స్, విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కొల్లాపూర్ వాసికిఅవార్డు

కొల్లాపూర్: సర్ సీవీ రామన్ అకాడమీ (సేవ సంస్కృతిక సంస్థ)హైదరాబాద్ 27 వ ఉగాది మహెూత్సవ సువర్ణ కంకణ అవార్డు పురస్కరించుకొని శనివారం హైదరాబాద్ హరిహర కళాభవన్ సినీ యాక్టర్ సుమన్ ప్రముఖులతో కొల్లాపూర్ తాలూకా పురోహితులు శివ శ్రీ వినయ్ కుమార్ శాస్త్రి కి సువర్ణ కంకణ. వైదిక ధర్మాచరణ విభూషణ రత్న అనే బిరుదు అవార్డులను పొందారు కొల్లాపూర్ వాసులు పలువురు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.